
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 06 జనవరి 2023

స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రశంసా పత్రం అందజేత



నవతెలంగాణ- భువనగిరి

స్వచ్ఛ సర్వేక్షణ్ -2022 కార్యక్రమాలలో భాగంగా భువనగిరి మున్సిపాలిటీ బహిరంగ మల విసర్జన నిర్మూలన ఓడిఎఫ్ కింద లక్ష్యం సాధించినందుకుగాను గురువారం హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదుగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. సత్యనారాయణ పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలం శారాజపేట గ్రామంలో దూడల యాదగిరి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ పద్మ పర్వతాలు ,,గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ మోరిగాడి శ్రీనివాస్, వార్డు సభ్యులు దూడల శ్రీధర్ ,మాజీ సర్పంచ్ బింజారపు రజని రవి ,నాయకులు దూడల ఎల్లయ్య, పుట్టల కిష్టయ్య ,సిద్దయ్య ,వీరస్వామి ,శ్రీనివాస్ ,బాలయ్య, సత్తయ్య, శ్రీనివాస్ ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సంస్థగతంగా పార్టీని బలోపేతం చేయాలి

- భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేపట్టాలి
- సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశంలో తమ్మినేని

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోరారు. గురువారం టీఎస్ఆర్ గార్డెన్లో జరిగిన మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి జనరల్ బాడీ సమావేశం డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై గ్రామస్థాయిలో ప్రజా ఉద్యమాల నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి గడపకూ తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టాలని కోరారు. గ్రామస్థాయిలో శాఖలను బలోపేతం చేయాలని ప్రజాసంఘాల నిర్మించి ప్రజల మద్దతును కూడా కట్టాలని కోరారు. బీజేపీ





వేస్తున్న ఎత్తుగడలను గ్రామస్థాయిలను అణిచివేసి దానివల్ల వచ్చే ప్రమాదాన్ని గ్రామీణ ప్రజలకు వివరించి చైతన్యపరచాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే ఎన్నికల వాతావరణం వచ్చిందన్నారు. పార్టీలని ప్రజల మద్దతు కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు. నిత్యం ప్రజల మధ్య ఉండే ఎర్రజెండా క్షేత్రస్థాయిలో మరింతగా బలపడేందుకు సిద్ధం కావాలన్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీకి ఆదరణ పెరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు కమ్యూనిస్టు పార్టీల వైపు చూస్తున్నారని దీని అవకాశంగా ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉద్యమాలు నిర్మించాలని కోరారు. గ్రామస్థాయిలో సమస్యలపై పోరాటలు నిర్వహించి చేయాలని పార్టీని బలోపేతం కోరారు. కార్యకర్తలు బాధ్యతగా సైనికులుగా పనిచేయాలని కోరారు. రానున్న ఎన్నికల దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలు కష్టపడి పని చేసి పార్టీ ప్రతిష్టతను పెంచాలన్నారు. ఫిబ్రవరిలో మిర్యాలగూడ జరిగే గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ జగదీష్,గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీ రాం నాయక్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్, కూన్ రెడ్డి నాగిరెడ్డి, వీరే పల్లి వెంకటేశ్వర్లు, డా.మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగా రెడ్డి, ఆయూబ్, పరుశురాములు, వినోద్ నాయక్, తిరుపతి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



కేంద్రంలో బీజేపీని గద్దె దించాలి

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

కేంద్రంలో బీజేపీని గద్దె దించాలని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం చిట్యాల పట్టణంలోని భువనగిరి రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర కాలనీలో మూడు కోట్ల విలువగల సీసీ రోడ్లు, పలు అభివృద్ధి పనులకు ఆయన రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, స్థానిక శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీ లక్ష్మీ గార్డెన్స్‌లో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. నాలుగేండ్ల కాలంలో చిట్యాల మున్సిపాలిటీకి రూ.20 కోట్ల అభివృద్ధి నిధులను, నకిరేకల్ నియోజకవర్గానికి రూ.200 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు. గుజరాత్ రాష్ట్రంలో రైతులకు 6 గంటల కరెంటు డబ్బులు తీసుకొని ఇస్తున్నారని అన్నారు. గుజరాత్ లో మంచినీళ్ల లేక జనం ఇబ్బందుల పాలవుతున్నారని అక్కడి ఆస్పత్రులు పాఠశాలలు మొత్తం మోదీ ప్రయివేట్ పరం చేశారని తెలిపారు. దేశంలో వ్యవసాయం మోటార్లకు మీటర్లు పెట్టిన ఘనత నరేంద్ర మోదీకి దక్కిందని విమర్శించారు. తెలంగాణలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు గుజరాత్ రాష్ట్ర ప్రజలకు తెలుస్తున్నాయనే అక్కస్సుతో తెలంగాణకు రావలసిన పన్నెండు వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం ఆపిందని ఆరోపించారు. నరేంద్ర మోదీకి కేసీఆర్ ఘనత నచ్చక తెలంగాణకు రావలసిన బ్యాంకు రుణాలను, ఇవ్వవలసిన కరెంటును ఇవ్వకుండా, గ్రామీణ ఉపాధి పథకంకు సంబంధించిన డబ్బులు రాకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. రైతులకు కల్లాలు కట్టించినందుకు 150 కోట్లను తిరిగి ఇవ్వవలెనని కేంద్ర ప్రభుత్వం తెలిపిందన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు 47 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిస్తే తెలంగాణ వచ్చిన తర్వాత మూడు కోట్ల మెట్రిక్ టన్నులు వరి ధాన్యం పండించి దేశానికి అన్నపూర్ణ రాష్ట్రంగా కేసీఆర్ తీర్చిదిద్దారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేసి కేంద్రంలో బీజేపీని గద్దదించాలన్నారు. రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ తాను కూడా చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.30 లక్షల నిధులను ఇచ్చి చిట్యాల అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందించాలనన్నారు. నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రెండు సంవత్సరాలలో 20 కోట్లు నిధులు వివిధ కార్యక్రమాలకు మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డిల సహకారంతో చిట్యాల మున్సిపాలిటీ తీసుకొచ్చానని తెలిపారు. సోషల్ మీడియాలో తనను విమర్శించిన వాళ్లకు తాను చేసిన అభివృద్ధిని కళ్లతో చూసి మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ రేగట్టె మల్లికార్జునరెడ్డి, చిట్యాల జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరి, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ , మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెల్ల లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆవుల ఐలయ్య, సింగిల్ విండో వైస్ చైర్మెన్ మెన్డే సైదులు, పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, జిట్ట పద్మా బొందయ్య, సిలివేరు మౌనిక శేఖర్, కోనేటి ఎల్లయ్య, జిగిని బిక్షం రెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, కాకులారపు బొర్రారెడ్డి, నర్రా బిక్షంరెడ్డి, ఖమ్మం పాటి నరసింహ, జిట్ట చంద్రకాంత్, దాసరి నరసింహ, చిత్రగంటి ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగం నిర్వీర్యం

నవతెలంగాణ -నల్లగొండ

- ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలి
- తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేటు రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.వీరయ్య, శ్రీకాంత్



చట్టాలు, నిబంధనలు మారుస్తూ కేంద్రంలోని మోడీ, రాష్ట్రాల్లోని కేసీఆర్ ప్రభుత్వాలు రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వీరయ్య, పి.శ్రీకాంత్ అన్నారు. తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్ర మూడవ రోజు గురువారం నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకుంది. యాత్ర బందానికి ఆటో, ట్రాలీ, కారు, జీపు డ్రైవర్స్, లారీ ఓనర్స్, ఆర్టీసీ,



ఎలక్ట్రిసిటీ కార్మికులు తదితర అసోసియేషన్లు, స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం నుండి బీటీఎస్, భాస్కర్ టాకీస్, గడియారం సెంటర్ మీదుగా ఎస్‌పీటీ మార్కెట్ కార్ల అడ్డ వద్ద వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముందు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలతో ముందుకు సాగింది. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ మోటార్ వాహన చట్టం 2019లో సవరణలు చేయాలని కేరళలో 'సవారి' పేరుతో ఏర్పాటుచేసిన సంక్షేమ బోర్డు రవాణారంగ కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. అదే తరహా బోర్డును మన రాష్ట్రంలోనూ ఏర్పాటుచేయాలని తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా తీసుకురావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల మోటార్ వెహికల్ యాక్ట్ తీసుకొచ్చిన సవరణల ద్వారా కార్మికులపై పెను భారం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. పెనాల్టీలు, పనిష్మెంట్లను విపరీతంగా పెంచడం ద్వారా కార్మికులు తన సంపాదనలో సగానికి పైగా వీటికి పోతున్నాయన్నారు. వారు తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్డు రవాణా రంగంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని, ఆర్టీసీని మరింత బలోపేతం చేసి పరిరక్షించాలని, కార్మికులపై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆటో, టాటా మ్యాజిక్, జీప్, ట్రాలీలకు అడ్డాలు ఏర్పాటు చేయాలని, ఇబ్బడి ముబ్బడిగా వేస్తున్న పోలీస్ ఫైన్లు నియంత్రించాలని కోరారు. ఈ సమస్యల సాధన కోసం రాబోయే కాలంలో రవాణా రంగ కార్మికుల్ని ఐక్యం చేసేందుకే ఈ జాత రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 2 నుంచి 11 వరకు కొనసాగిస్తున్నట్టు తెలిపారు. జాతా అనంతరం హైదరాబాద్ లో పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్టు చెప్పారు.

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది రవాణా రంగ కార్మికులు ఉన్నారని అన్నారు ప్రధానంగా ఆటో టాక్సీ లారీ జీపు కారు స్కూల్ బస్సులు ఉంటే వాహనాలపై డ్రైవర్లుగా ఉన్నత చదువులు చదివి ఉపాధి లేక జీవిస్తున్నారని అన్నారు వీరి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోగా వివిధ రకాల వేధింపుల గురి చేస్తుందని విమర్శించారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం భవన నిర్మాణ కార్మిక తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులకు అనువైన చోట అడ్డాలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం రవాణా అనేది రాష్ట్రాల పరిధిలో ఉన్నది కానీ కేంద్ర ప్రభుత్వం ఎం వి యాక్ట్ 2019ని హలో అక్క ఎంవి యాక్టిస్ 2019 సవరించాలని, ఓవర్ లోడ్ పెనాల్టీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ పట్టణ కన్వీనర్ దండంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్, జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఎండి.సలీం, నాయకులు పింజర్ల సైదులు, అద్దంకి నరసింహ, భీమగాని గణేష్, గంజి యాదగిరి, నరసింహ, వెంకన్న, కందుల నరసింహ, భతుల సుధాకర్, బోడ స్వామి, అజీజ్, హనుమంతు, సోములు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ కథనంతో..
మన ఊరు -మనబడి
నాణ్యమైన పనులకు శ్రీకారం

- ఎల్లారెడ్డిగూడెం పాఠశాలలో పున నిర్మాణ పనులు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు చేపట్టిన మన ఊరు మనబడి పనులు అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల ప్రకృతి వ్యవహారంతో నాసిరకం పనులు వల్ల మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఘటనను ప్రత్యేక కథనంగా నవతెలంగాణ ప్రచురించిన విషయం విదితమే. కథనానికి స్పందించిన ఆ గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్ కేవీపీఎస్ జిల్లా నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు, మండల స్థాయి అధికారులు పాఠశాలలను సందర్శించి నాణ్యమైన పనులకు శ్రీకారం చుట్టారు. గురువారం ఆ పాఠశాలలో ఇటీవల చేసిన నసిరకం మరమ్మత్తులను పూర్తిస్థాయిలో తొలగించి సాంకేతిక పరమైన లోపాలు లేకుండా నాణ్యమైన పనులను చేపట్టారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన ఊదరి లింగస్వామి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. 2001-02 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన అతని స్నేహితులు గురువారం లింగస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లింగస్వామి కుటుంబ సభ్యులకు రూ.74వేలతోపాటు క్వింటాల్ 75 కిలోల బియ్యాన్ని పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో బంగారు అంజయ్య, కొప్పుల లింగారెడ్డి, బాతరాజు లింగస్వామి, మాదగోని పరమేశ్‌గౌడ్, ఉపేందర్‌రెడ్డి, యాట మహేందర్, ఆనగంటి లింగస్వామి, రమణ, మంజుల, కల్పన, శ్రీకాంత్‌రెడ్డి, రంగారెడ్డి, నర్సింహా, లింగారెడ్డి పాల్గొన్నారు.



మల్లు స్వరాజ్యం స్మారక గ్రామీణ క్రీడోత్సవాలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

జనవరి 10 నుండి 16 వరకు జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐ ,ఐద్వా ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం స్మారక గ్రామీణ క్రీడోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐ ,ఐద్వా జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయలకు సంక్రాంతి క్రీడలు ప్రతీకలు అన్నారు. క్రీడలు మానసిక ప్రశాంతతకు, శారీరక దారుఢ్యానికి దోహద పడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో అనేకమంది క్రీడాకారులు ఉన్నప్పటికీ ,వారికి సరైన ప్రోత్సాహం లేకపోవడంతో మట్టిలో మాణిక్యం లాంటి అనేక మంది క్రీడాకారులు క్రీడారంగంలో రాణించలేకపోతున్నారని తెలిపారు. దీని మూలంగా మన దేశం ప్రపంచ దేశాల సరసన క్రింది నుండి రెండో వరుసలో ఉండడం బాధాకరమన్నారు. పాలకులు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. క్రీడా రంగానికి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తే మన దేశం ప్రపంచ దేశాలలో కంటే ఎక్కువ పసిడి పంట పండించే అవకాశం ఉందన్నారు. సామాజిక బాధ్యత కలిగిన ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ,ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పట్టణాలలో విస్తృతంగా వివిధ రకాల క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మద్దెల జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెళ్లి సైదులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వినోద్ నాయక్ ,ధనియాకుల శ్రీకాంత్ ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్ ,బోయిళ్ళ నవీన్ ,ఐద్వా జిల్లా నాయకురాలు జూలకంటి విజయలక్ష్మి ,సురభి లక్ష్మి ,ఝాన్సీ ,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు షేక్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



రంగారెడ్డి జిల్లా బండ లేమూరు,యాదాద్రి భువనగిరి జిల్లా పోర్లగడ్డ తండా రోడ్డు మరమ్మతుల పనులకు రూ.24 లక్షలు మంజూరయ్యాయి.రోడ్డు పనులు వారం క్రితం ప్రారంభించారు. ఈ పనులను గురువారం మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రాకపోకలు జరగా లంటే పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరముందన్నారు. ఈ రోడ్డు పనులు పూర్తయితే సుమారు 20 గ్రామాలకు గిరిజన తండాలకు ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పడుతుందన్నారు. పరిశీలించిన వారిలో మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ,వీరయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, కిషన్ నాయక్, శ్రీను తదితరులు ఉన్నారు.

నేడు కేటీఆర్ రాక



నవతెలంగాణ-చండూరు

ఐటిశాఖ మంత్రి కేటీఆర్ నేడు గట్టుప్పల్, చండూరుకు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు రానున్నారు. ఇటీవల నిర్వహించిన మునుగోడు ఉప ఎన్నికల్లో మున్సిపల్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేసేందుకు మంత్రి రెండు గంటల 30 నిమిషాలకు చండూర్‌కు రానున్నారు. పట్టణంలో 22 కోట్లతో డివైడర్‌తో కూడిన డబుల్ రోడ్డు నిర్మాణం, రూ. రెండు కోట్లతో మున్సిపల్ కార్యాలయం భవనం, రూ.5.5 కోట్లతో అంతర్గత డ్రైనేజీ, సీసీ రోడ్లు, 50 లక్షలతో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, నిర్మాణాలకు మంత్రి కేటీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో శంకుస్థాపన చేయనున్నారు. పట్టణంలో సమస్యలపై ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. 3 గంటల నుండి 3.30 ల మధ్య పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కోరారు.

సభ స్థలాన్ని కలెక్టర్ పరిశీలన

చండూర్‌లో నేడు నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు హాజరవుతున్న మంత్రి కేటీఆర్ సభను గురువారం నల్లగొండ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్నతో కలిసి పరిశీలించారు. ఆర్డీవో జయచంద్రారెడ్డి, పిఆర్ డిఓ కాశీ నందిని, ఎడిషన్ డీఆర్‌డీ శైలజ, ఎంపీడీవో యాకూబ్ నాయక్, సీఐ అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, సంబంధితశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెయిన్స్‌కు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్‌కు చెంది ఫిజికల్ టెస్ట్‌లో అర్హత సాధించిన ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కే.విజయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజికల్ టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈనెల 9 వ తేదీలోగా బీచ్ స్టడీ సర్కిల్ నల్లగొండలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్ పొందిన అభ్యర్థులు 75 శాతం హాజరు కలిగి ఉంటే వెయ్యి రూపాయల ఉపకార వేతనంతోపాటు స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. జిరాక్స్ ప్రతులు, 3 పాస్ ఫోటోలతో దరఖాస్తును స్టడీ సర్కిల్‌లో అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 08682 -220007ను సంప్రదించాలని పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్



విద్యారంగ అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు కలిసికట్టుగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో టీయూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు పూజర్ల శంబయ్య ఆ సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు సంధి నేని వెంకటేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు పోతుల వెంకటనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాల రామ్ రెడ్డి, మండల అధ్యక్షులు కోట మల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ మురళి, జిల్లా సహాధ్యక్షులు యర ఎల్లయ్య, నాయకులు పలస రామలింగయ్య, చౌగోని సత్యనారాయణ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలి

- రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన

తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం నల్లగొండ ఎస్ఈ కార్యాలయం ముందు కాంట్రాక్టు ఉద్యోగ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామాలకు, పట్టణాలకు ఇంటింటికి మంచినీరు సరఫరా చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ స్కీంలో మెగా రాఘవ, సియాన్, జీవిపిఆర్,లాంటి పెద్దా సంస్థలు తక్కువ వేతనాలు, చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నాయన్నారు. కార్మికులందరి కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గుర్తింపుకార్డులు, వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జంజరాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ ఎస్సీ కార్యాలయాల ముందు దీక్షలు ఒక వైపు కొనసాగిస్తూనే హైదరాబాద్ ఈఎన్‌సీ కార్యాలయం ముట్టడికి సన్నద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా దశలవారీగా పోరాటాలు ఉధృతం చేస్తూ హక్కులు సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, గుర్రం వెంకటేశ్వర్లు, దాసరి మల్లేష్, ఉయ్యాల మురళి, నామ సైదులు, బ్రహ్మాచారి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుతోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-దామరచర్ల



పరిశ్రమల ఏర్పాటుతోనే అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే భాస్కరరావు అన్నారు. మండలంలోని వాడపల్లి ఇర్కిగూడెం గ్రామాల మధ్య 72హెక్టార్లల విస్తీర్ణంలో 720 కోట్ల వ్యయంతో ఫెర్రో అల్లాయి, స్టీల్ కాంప్లెక్స్ పరిశ్రమలతో పాటు థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణం కోసం అదనపు కలెక్టర్ అధ్యక్షతన కాలుష్యనియంత్రణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమల ఏర్పాటుతోటే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. పరిశ్రమ ప్రాజెక్టు రిపోర్టులో చెప్పిన విధంగా అమలు చేయాలని కోరారు. ఈ పరిశ్రమలో క్రోమియం ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసిందని, ఒక వేళ అలా జరిగితే మాత్రం అడ్డుకుంటామని రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు విరకోటిరెడ్డి , దామరచర్ల సర్పంచ్ బంటు కిరణ్‌లు చెప్పారు. కృష్ణా నది కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ సురేష్ బాబు, ఎంపిపి నందిని రవితేజ, జెడ్పీటీసీ లలిత హతిరామ్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

భారీ పోలీస్ బందోబస్తు...

భారీ పోలీసు బందోబస్తు మధ్య పరిశ్రమ ప్రాంగణంలోనే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది. పరిశ్రమకు వెళ్లే దారిలో కిలోమీటర్ ముందు పోలీస్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ సభ జరిగే ప్రదేశం మొత్తం పోలీసులు మోహరించారు. ఆయా గ్రామాలలో కాకుండా పరిశ్రమ ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల విమర్శలు వ్యక్తం అయ్యాయి.

కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్ తదితర పథకాలలో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం నల్లగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాములబండలో ఆశా వర్కర్లను కలిసి కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఆశ, అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు, కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆరోపించారు. కార్మికుల పోరాట ఫలితంగా 2013 మేలో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీముల ప్రయివేటీకరణ ఆపాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ నిర్ణయం జరిగి 8 సంవత్సరాలు అవుతున్న కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ అందుకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచకపోవడం సిగ్గుచేటన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ జనవరి 6న అన్ని మండల తాసిల్దార్ కార్యాలయాల ముందు జరిగే నిరసన కార్యక్రమంలో స్కీం వర్కర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భీమగాని గణేష, ఆశా వర్కర్లు సైదమ్మ, భారతి, తేజేశ్వరి, సంతోష, సరస్వతి, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల గొంతుక నవతెలంగాణ

నవతెలంగాణ-త్రిపురారం

నవతెలంగాణ దిన పత్రిక ప్రజల గొంతుకని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం త్రిపురారం మండల కేంద్రంలో నవ తెలంగాణ దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నవతెలంగాణ పత్రిక నిత్యం ప్రజలను తమ వార్తలతో చైతన్య పరుస్తూ ప్రజల సేవలో తరిస్తుందని కొనియాడారు. ఈ పత్రిక ఇలానే ప్రజలకి సమాచారం అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలి కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రామాంజి రెడ్డి, సైదులు, అంజి, రవి రామలింగం, సైదులు, పండు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను దగ్గరుండి పర్యవేక్షించాలి

- డీఈఓ భిక్షపతి



నవతెలంగాణ-పెద్దవూర

మన ఊరు-మన బడి' కింద చేపట్టిన పనులను సకాలంలో వేగవంతంగా పూర్తి చేసేలా ప్రదానోపాధ్యాయులు దగ్గర వుండి పర్యవేక్షణ చేయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. గురువారం పెద్దవూర మండలంలోని పెద్దవూర, చిన్నగూడెం, పెద్దగూడెం, కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మనబడి కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న పనులను పర్యవేక్షించి మాట్లాడారు. పనులను వేగవంతం చేయాలని, పాఠశాలల్లో సుందరీకరణ పనులను, మొక్కల పెంపకం, తదితర పనులను పాఠశాల ఉపాధ్యా యులు నిర్వహించాలని సూచించారు. అన్ని పాటశాలల్లో ఎఫ్ ఎల్ ఎన్ బోధనా విధానం పకడ్బందీగా అమలు అయ్యేల చూడాలని మండల విద్యాధికారి బాలునాయక్‌ను నోడల్ అధికారి శ్రీనివాస్‌కు సూచించారు. ఆయన వెంట ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు ఉన్నారు.

సంక్షేమ హాస్టళ్లను గాలికొదిలేసిన ప్రభుత్వం

- ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటింగ్ చార్జీలు పెంచాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్
- అన్నం ప్లేట్లతో ఏఎస్‌డబ్లూఓ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ



సంక్షేమ హాస్టళ్లను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని, పెంచిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏఎస్డబ్ల్యు కార్యాలయం ముందు ఖాళీ ప్లేట్స్ పట్టుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎండి.అంజద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నా కాని సంక్షేమ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు మాత్రం ఎందుకు మెస్ చార్జీలు పెంచడం లేదని ప్రశ్నించారు. మెస్ ఛార్జీలు పెంచి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా కానీ ఇప్పటివరకు మళ్లీ దానిపైన ఉసేలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కళాశాల హాస్టల్ విద్యార్థులకు పాకెట్ మనీ ఇస్తున్నామని చెప్తున్నారు కానీ ఇప్పటివరకు దాదాపు మూడేండ్ల ప్యాకెట్ మనీ రాని పరిస్థితి ఉందన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం మెనూ తగ్గిస్తూ విద్యార్థులకు చాలీచాలని ఆహారంతో కనీసం పౌష్టిక ఆహారం పెట్టలేని పరిస్థితి ఈ ప్రభుత్వాలు తెచ్చాయన్నారు. ఎంతో ఆర్భాటంగా గురుకులాలు ప్రారంభిస్తున్న ప్రభుత్వం అందులో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను మాత్రం కనీసం పట్టించుకోని పరిస్థితి కనిపిస్తుంది. గురుకులాల్లో రోజురోజుకీ ఫుడ్ పాయిజనై అనేకమంది విద్యార్థులు అనారోగ్య పాలవుతున్న పరిస్థితి కనిపిస్తుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీసం పట్టనట్టే వ్యవహరిస్తుందని తెలిపారు. గర్ల్స్ కళాశాల హాస్టల్ లకు ఎంబీబీఎస్ డాక్టర్‌ని నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోసంక్షేమ మంత్రులు ఇద్దరు ఏ ఒక్కరోజు కూడా హాస్టల్ లను సందర్శించి , హాస్టల్ ల పైన మాట్లాడిన రోజే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు రూ. 3 వేలకు పెంచాలని, ప్రతి విద్యార్థికి సకాలంలో పాకెట్ మనీ ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో మంత్రుల కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కోర్ర సైదానాయక్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వదూద్, మూడవత్ జగన్‌నాయక్, దామరచర్ల మండల కార్యదర్శి ధీరవత్ వీరన్న వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్, సమ్మద్, ఉపేందర్, కోటేష్, తరుణ్ న్యూమన్ ఆనంద్ తదితరులున్నారు.

అద్దంకి బైపాస్ రోడ్డు వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేయాలి

- పిట్టంపల్లి నుండి జిల్లా కలెక్టరేట్ వరకు

ఈనెల 9న పాదయాత్ర

నవతెలంగాణ-నల్లగొండ



నేషనల్ హైవే 65 నుండి అద్దంకి బైపాస్ రోడ్డు వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జనవరి 9న పిట్టంపల్లి నుండి కలెక్టరేట్ వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ నల్లగొండ పట్టణ కార్యదర్శి ఎండీ.సలీం, కట్టంగూరు మండల కార్యదర్శి పెంజర్ల సైదులు పిలుపునిచ్చారు. గురువారం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఈనెల 9 న జరిగే పాదయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్టంగూరు, నార్కట్ పల్లి, శాలిగౌరారం మండలాల పరిధిలోని సుమారు 20 గ్రామాల ప్రజలు నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకోవటానికి దూరబారం తగ్గడానికి ఉపయోగంగా జాతీయ రహదారి 65 పామన గుండ్ల నుండి నల్లగొండ అద్దంకి బైపాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జనవరి 9న పిట్టంపల్లి నుండి జిల్లా కలెక్టరేట్ వరకు జరిగే పాదయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. శాలిగౌరారం, నార్కట్‌పల్లి, కట్టంగూర్ మండలాల పరిధిలోని పలు గ్రామాల నుండి నల్లగొండ పట్టణ పరిధిలో బాదే గూడెం తలబాయి గూడెం చంద్రగిరి విలాస్ ఓ సి టి ఎల్ కాలనీలు చర్లపల్లి, ఇకా అనేక గ్రామాల వందలాది మంది ప్రజలు నిత్యం ఈ సింగిల్ రోడ్డు వెంట నల్గొండ జిల్లా కేంద్రానికి వెళ్తుంటారు. నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు చోటుచేసుకుని అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నకిరేకల్ నల్లగొండ నియోజకవర్గాల అనుసంధానంగా జిల్లా కేంద్రానికి రావడానికి ఉపయోగకరంగా ఉన్న ఈ రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయకుండా సింగిల్ రోడ్డుగా ఉన్న ఈ రోడ్డును డబల్ రోడ్డుగా విస్తరించి ప్రజలు ప్రాణాలు కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. ఈనెల 9న ఉదయం 8 గంటలకు పిట్టంపల్లిలో పాదయాత్ర ప్రారంభమవుతుందని అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతిపత్రం ఇస్తామని ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య తుమ్మల పద్మ, నల్లగొండ పట్టణ, కట్టంగూర్ మండల కమిటీ సభ్యులు ఎన్న నర్సిరెడ్డి, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, అద్దంకి నరసింహ, ఉడుగుండ్ల రామకృష్ణ, ఊట్కూరు మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు, యాదయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే

నవతెలంగాణ-నకిరేకల్



సంఘసంస్కర్తగా, రచయిత్రిగా సామాజిక సంస్కరణలకై నడుం బిగించిన బహుముఖ ప్రజ్ఞాశాలి సావిత్రీబాయి పూలే అని టీఎస్ యూటీఎఫ్ ప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆ సంఘం డివిజన్ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా మహిళా కన్వీనర్ సిహెచ్. వరలక్ష్మి అధ్యక్షతన జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు, నకిరేకల్ మండల శాఖ అధ్యక్షులు టీ.నర్సింహమూర్తి, ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాస్, శాలిగౌరారం, కేతెపల్లి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.డి.రఫీ, ఆర్.రఘు, ఎ.శంకర్, నకిరేకల్,శాలిగౌరారం మండల శాఖ మహిళా కన్వీనర్లు యాదమ్మ, మానస, పద్మలత, దేవయాని, సునీత, శ్రీదేవి,సీనియర్ నాయకులు బి.వేణుగోపాల్, వి.శ్రీనివాస్, ఎస్.సత్యనారాయణ, జి.భద్రయ్య, ఎల్.నగేష్,ఆర్.రాకేష్, బి.శ్యామ్, రమేష్, చక్రపాణి, రవికుమార్ పాల్గొన్నారు.

మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-నకిరేకల్



చట్టసభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఐద్వా జిల్లా కార్యవర్గ సభ్యులు చన్నబోయిన నాగమణి, బహురోజు ఇందిరా పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పన్నాల గూడెంలో ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఎక్కువగా రద్దీ ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు పన్నాల శశికళ, సుంకి మనమ్మ, స్వరూప, రేణుక మంజుల, రమాదేవి పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

దళిత్ శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో.. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంను మండల కేంద్రంలో గురువారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు ప్రారంభించారు. దళిత శక్తి ప్రోగ్రాం అధినేత డాక్టర్ విశారదన్ చేస్తున్న 10 వేల కిలోమిటర్ల స్వరాజ్య పాదయాత్రకి సంఘీభావంగా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మధు, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు యుగెందర్, మండల కార్యదర్శి శంకర్, సత్యనారాయణ శ్రావణ్, రాకేష్, విజయ్‌కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.



లైంగికదాడులను అరికట్టాలి

నవతెలంగాణ-నల్లగొండ

దేశంలో రోజురోజుకు మహిళలపై పెరుగుతున్న దాడులను అత్యాచారాలను అరికట్టాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని 21 వార్డులో ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఏదో ఒక ప్రాంతంలో మహిళలపై దాడులు అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు దాడులను అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణం సహాయ కార్యదర్శి ఫాతిమా బేగం, సాబేర బేగం రోజా, నిరోషా, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- జాతీయ వర్క్ షాప్‌లో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవ తెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని న్యూఢిల్లీలో జరుగుతున్న రెండు రోజుల జాతీయ వర్క్ షాప్‌లో గురువారం మొదటి రోజు తెలంగాణ పథకాలను ఎంపీపీ కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కపిల్ పటేల్ కు వివరించారు. రూరల్ డెవలప్మెంట్ పై ఢిల్లీలో బిఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో నిర్వహించిన నేషనల్ వర్క్ షాప్‌లో తెలంగాణ ప్రజా సంక్షేమ పథకాల అమలుపై ఆయన ప్రణాళికను తయారుచేసి కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రికి అందజేశారు. గ్రామీణ ప్రాంతాలలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రైతులకు ఏ విధంగా మేలు జరుగుతున్నాయో రూపొందించిన ప్రణాళిక ద్వారా తెలియజేశారు. అదేవిధంగా కల్లాల నిర్మాణం, రైతు వేదికలు, పలు అభివృద్ధి పనుల తీరు పథకాల అమలు సమావేశంలో స్పష్టంగా వివరించారు.



టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

నవతెలంగాణ-మిర్యాలగూడ


తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) మిర్యాలగూడ ప్రాంతీయ కార్యాలయం టీచర్స్ భవన్‌లో గురువారం మహిళా తొలి ఉపాధ్యాయురాలు, సామాజిక ఉద్యమకారిణి, సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తూనే ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని, ఈ సంవత్సరం పోరాటాల సంవత్సరంగా భావించాలని కోరారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జీ. నాగమణి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై. సైదులు, పీ.వెంకటేశం, ఉపాధ్యక్షులు బీ.శ్రీనివాసాచారి, అరుణ, కోశాధికారి శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కే.విజయలక్ష్మి, ఏ.చిన వెంకన్న, ఎస్. వెంకన్న, ఆడిట్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, జిల్లా క్రీడల విభాగ కన్వీనర్ సురేందర్‌రెడ్డి, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈవో బాలాజీనాయక్ అన్నారు. బోధన అభ్యసనా సామాగ్రి మేళాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల స్థాయి ప్రాథమిక పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులందరికీ ఎన్‌బీఆర్ ఫౌండేషన్ తరపున సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు పంపిన జ్ఞాపికలను గురువారం ఎంఈఓ బాలాజీనాయక్ బహుకరించారు. వారి జీవితాన్ని పూర్తిగా తీసుకుని ఉపాధ్యాయులు సామాజిక అసమానతలను రూపుమాపుటకు విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మెన్ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-చిట్యాల



నూతనంగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియామకమైన విద్యార్థి ఉద్యమ నేత డాక్టర్ ఈడిగ ఆంజనేయగౌడ్ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని గురువారం హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన తెలంగాణ సింగిల్ విండో డైరెక్టర్స్ ఫోరం చైర్మెన్ ఏనుగు రఘు మా రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బొడిగ అంజయ్యలు చైర్మెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉద్యమ నాయకుడికి ముఖ్యమంత్రి కేసీఆర్ స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మెన్ పదవి కల్పించడంతో హర్షం వ్యక్తం తెలియజేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

యువత వివేకానంద మార్గంలో నడవాలి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



యువత ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యం దిశగా వివేకానందుడు చూపిన మార్గంలో నడవాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలుర, ఒకేషనల్ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన సర్వీసులు, క్రీడల శాఖ జిల్లా స్థాయి యువజనోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, సమాజం నాకు ఏమి ఇచ్చింది అని కాకుండా సమాజం కోసం మనం ఏం చేశామని సంకల్పంతో యువత ముందుకు అడుగు వేయాలని సూచించారు. అనంతరం కళాకారులకు గెలుపొందిన యువతకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, ఉమ్మడి రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ కటికం సత్తయ్య గౌడ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు తీగల జాన్ శాస్త్రి, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ మక్బుల్ అహ్మద్, కౌన్సిలర్లు బోయినపల్లి శ్రీనివాస్, సమీయుద్దీన్, పట్టణ పార్టీ కార్యదర్శి బోనగిరి దేవేందర్, తలారి యాదగిరి, గంజి రాజేందర్, బాలు మాస్టర్, సిరిగిరి సురేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎల్ఓసీ చెక్కులు అందజేత

నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి గురువారం తన క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు ఎల్ఓసీ చెక్కులు అందజేశారు. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పాలడుగు సుజాత అనారోగ్యంతో బాధ పడుతున్నందున, హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స కోసం రూ.2.50 లక్షలు, నల్లగొండ పట్టణానికి చెందిన కంది కమలమ్మకు రూ.2లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కునువారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మండల అధ్యక్షులు దేప వెంకట్‌రెడ్డి, పట్టణ పార్టీ అధికార ప్రతినిధి, సందినేని జనార్ధన్‌రావు, కొత్తపల్లి సర్పంచ్ రొమ్ముల నాగయ్య, చింత సైదులు, ఫోటో జర్నలిస్ట్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరించిన వీసీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం 2023 నూతన డైరీని ఎంజీయూ వీసీ ఆచార్య గోపాల్‌రెడ్డి గురువారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ అంజిరెడ్డి, ఓఎస్‌డీ ఆచార్య అల్వాల రవి, డాక్టర్ శ్రీదేవి, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ మిరియాల రమేష్, హాస్టల్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ సాగర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి, అడిషనల్ కంట్రోలర్ కే.హరీష్ కుమార్, ప్రిన్సిపాల్లు ఆచార్య రేఖ, ఆచార్య అన్నపూర్ణ, అరుణప్రియ, డాక్టర్ కళ్యాణి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉపేందర్ రెడ్డి, డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి


నవతెలంగాణ-మిర్యాలగూడ



మహిళలు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదురి గోవర్ధనమ్మ కోరారు. ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం నందిపాడులో ఒకరోజు సభ్యత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు. మహిళా చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అలివేలు, చంద్రకళ, మల్లిక, గోపమ్మ భవాని, రమాదేవి, పద్మ, ఎస్.కె కుల్సానా, మల్లిక, గీత, పద్మ, రాజేశ్వరి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఆరు నెలల నుండి మాధ్యానికి బానిసై మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంలలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బొడిగే రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... కొత్తగూడెం గ్రామానికి చెందినచిరుమర్తి స్వామి (25) గత ఆరు నెలలుగాఎలాంటి పని చేయకుండా మాధ్యానికి బానిసై త్రాగడం వల్ల ఆరోగ్యం చెడిపోయి, మానసికంగా కృంగి పోయి. డిసెంబర్ 31న గ్రామంలోని కోమటిరెడ్డి రామిరెడ్డి భావి వద్దకు వెళ్లి అక్కడ గడ్డి మందు తాగి ఇంటికి వచ్చి నేను గడ్డి మందు తాగినానని తన అన్నకు తెలుపగా వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రి నల్లగొండ తీసుకవెళ్లి చికిత్స నిర్వహిస్తుండగా గురువారం తెల్లవారుజామున 3:30 సమయంలో చికిత్స పొందుతూ మరణించారు. మృతుడి కి భార్య ఒక కుమారుడు ఉన్నారు. మృతుడు తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

పాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కోదాదరూరల్



పట్టణంలోని కోర్టు ఆవరణలో 2023 సంవత్సర అఖిలభారత న్యాయవాదుల సంఘానికి సంబంధించిన పాకెట్ క్యాలెండర్‌ను జడ్జి ఎస్.శ్యాంసుందర్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సినియర్ న్యాయవాదులు ఎస్ఆర్‌కే మూర్తి, సుధాకర్ రెడ్డి, వేజుళ్ల రంగారావు, రాంరెడ్డి, రంజాన్ భాష, హనుమంతరావు, ఎస్‌కే. జానీ పాషా, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

రేపాల పీహెచ్‌సీ వైద్యాధికారిగా యెల్లా శ్రీశైలం



మునగాల : రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా యెల్లా శ్రీశైలం గురువారం బాధ్యతలు స్వీకరించారు. యాదాద్రి జిల్లా మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసిన ఆయన రెగ్యులర్ డాక్టర్‌గా రేపాలకు వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన వైద్యాధికారి డాక్టర్ దిలీప్ కుమార్ ఉన్నత చదువుల నిమిత్తం హైదరాబాదుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆరోగ్య సిబ్బంది అందుబాటులో వుంటూ ప్రజలకు అన్ని వేళల వైద్య సేవలందించాలని సూచించారు. నూతనంగా వచ్చిన వైద్యాధికారికి సి బ్బంది స్వాగతం పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు వినోద, శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ, స్వాతి, శాంతయ్య, నరసమ్మ జగ్గయ్య, వెంకటమ్మ పాల్గొన్నారు.



ప్రజా సమస్యలను గుర్తించడంలో నవతెలంగాణ ముందు

నవతెలంగాణ -తిరుమలగిరి

ప్రజా సమస్యలను గుర్తించడంలో నవతెలంగాణ దినపత్రిక ముందు ఉంటుందని గ్రామీణ వైద్యుల సంఘం, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రయ్య గౌడ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో అధ్యాపకులతో కలిసి నవ తెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి వారధిగా పనిచేసేది మీడియానే అని అన్నారు. అదేవిధంగా కళాశాల కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. నిజాన్ని నిర్భయంగా తెలియజేసే పత్రిక నవ తెలంగాణ అని ఈ పత్రిక అంచలంచలుగా అభివృద్ధిలో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు మహమ్మద్ జాన్ పాషా, వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపల్ నెల్లుట్ల రాజు, అధ్యాపకులు ప్రభాకర్, సురేందర్, సైదులు, వీరన్న, శంకర్, వేమన, కరుణ, మరియు నవతెలంగాణ మండల రిపోర్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కోసం గ్రామసభ

నవతెలంగాణ -ఆత్మకూర్ ఎస్



మండలంలోని ఏపూర్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కోసం గ్రామ సభను సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ లాలు నాయక్ ,ఆర్ఐ అంజయ్య, రమేష్ హాజరయ్యారు. గ్రామంలో 65 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను నిర్మించారు. వాటికి 262 మంది దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను గ్రామ సభలో ప్రకటించారు. ఈ నెల 6 నుండి 11 వ తారీకు వరకు నలుగురు అధికారులు గ్రామానికి వచ్చి సర్వే నిర్వహిస్తారన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు ఇంటి వద్ద ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమ సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్, ఎంపిటిసి దామిడి మంజుల శ్రీను ఉపసర్పంచ్ అవిరె పద్మ అప్పయ్య వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా ఆరాధ్య ఫౌండేషన్

నవతెలంగాణ- తుంగతుర్తి

ఎలాంటి ఆసరా లేని నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తామని, తెలంగాణ ఉద్యమకారులు, సమాజ సేవకులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్‌తెలిపారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన తప్పెట్ల ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా కుటుంబాన్ని గురువారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి పోతరాజు సురేష్ , తాడోజు వాణి, శ్రీకాంత్ రాజ్, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు వీరబోయిన శ్రీను, వెంకన్న,అంబటి ప్రసన్నకుమార్, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

డీఏలను వెంటనే మంజూరు చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్ లో ఉన్న మూడు డీఏలు వెంటనే చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు జి. సుదర్శన్ రావు, కార్యదర్శి బి. నర్సయ్య డిమాండ్ చేశారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించి మాట్లాడారు. పెన్షనర్లకు ఆదాయం పన్ను రద్దు చేయాలని తెలిపారు. ప్రతినెల 1నే పెన్షన్లు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎం. పద్మా రెడ్డి, జిల్లా కౌన్సిలర్స్ కె. వెంకట్ రెడ్డి, కె. కృష్ణమాచారి, సిహెచ్. మల్లయ్య, ఎస్. సత్తిరెడ్డి, కె. దామోదరాచారి, బి. అమృతా రెడ్డి, జి. రామ్ రెడ్డి, జె. ఉపేందర్ రావు, పి. కృష్ణమూర్తి, కె. కుమారస్వామి, పి. వై. దేవకుమార్, ఆర్. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో మహిళ మృతి

నవతెలంగాణ - మద్దిరాల



ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని రెడ్డిగూడెంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది.హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం... తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన బొబ్బలి మహేష్ రెడ్డిగూడెం గ్రామానికి చెందిన రైతు చెందిన వ్యవసాయ భూమిని కౌల్ కి తీసుకొని సాగు చేసుకుంటున్నాడు. అందులో భాగంగా గురువారం కూలీలతో నాటు వేసే క్రమంలో తన భార్య అయిన బొబ్బలి స్రవంతి(28) నాటు వేసే కూలీల దగ్గరకు వెళ్లే క్రమంలో అప్పటికే తెగి ఉన్న విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి బాబు చరణ్(6) ఇద్దరు కుతురులు ఉమ (9)వృత్తిక(3) ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కోదాదరూరల్/ చిలుకూరు



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిలుకూరు మండలం కట్టకోమ్ము గూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల చెందిన 30 మంది నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన నాయకులను, కార్యకర్తలకు గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో గత ఎనిమిదేళ్లగా కొనసాగుతున్న అభివృద్ధికి ఇతర పార్టీల నుంచి ఆగకుండా వలసలు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు కొండ సైదయ్య, మాజీ ఎంపీపీ బజ్జూరు వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి భట్టు శివాజీ నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు కట్టెకోల వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు అనంత సైదయ్య, పాయిల కోటేశ్వరరావు, తిపురిశెట్టి బసవయ్య, యూత్ మండల అధ్యక్షులు గన్నా అశోక్, బీఆర్ఎస్ నాయకులు వెంకటరమణ, వేముల పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



నవతెలంగాణ-చిలుకూరు

నిరుపేదలను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి చినరాములు అన్నారు. గురువారం మండలంలోని బేతవోలు గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన గ్రామ సభ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వట్టికూటి చంద్రకళ నాగయ్య, ఎంఆర్‌ఓ రాజేశ్వరి దేవికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, పిల్లి వీరమల్లు, ఎగ్గడి లింగయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పాలకీడు



నేడు హుజూర్నగర్ నియోజకవర్గానికి వస్తున్న కేటీఆర్ పర్యటనకు పాలకీడు మండలం నుండి అత్యధికంగా కార్యకర్తలు, ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని అనేక గ్రామాలకు వెళ్లి పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేశారు. శూన్యపహాడ్, జానపాడు తదితర గ్రామాల్లో ఆ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలతో సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ యరెడ్ల సత్యనారాయణరెడ్డి, పార్టీ మండల అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, సొసైటీ డైరక్టర్ శంకర్, గ్రామశాఖ అధ్యక్షులు రామావత్ అశోక్, మండల సంయుక్త కార్యదర్శి రామావత్ నరి నాయక్, మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, షోషల్ మీడియా అధ్యక్షులు షేక్ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వైపు...యువత చూపు...

• రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట

బీజేపీ పాలనతో విసుగు చెందిన యువత బీఆర్ఎస్‌వైపు మొగ్గుచూపుతున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధి లోని కుడ కుడ లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వార్డ్ 1,2,14 ల నుండి బీజేపీ , కాంగ్రెస్ లకు చెందిన 300 మంది యువకులు బీఆర్ఎస్ లో చేరిన సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కేంద్రం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఉన్న ఉద్యోగాలను ఊడతీస్తుండడంతో యువత కేంద్రం తీరుపై విసుగు చెందుతున్నారన్నారు. ఇప్పటికే ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసిన మోడీ ప్రభుత్వం బీఎస్ఎన్ఎల్, పోస్టల్, రైల్వేతో పలు ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం ప్రయివేటీకరణకు రంగం సిద్ధం చేసుకుందన్నారు. మతంపేరుతో రాజకీయం చేస్తూ దేశంలో చిచ్చుపెడుతున్నదని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశానికి నూతన పార్టీ బిఆర్ఎస్, సమర్థ నాయకత్వం కేసీఆర్ రూపం లో దొరికిందన్నారు.దేశ ప్రజల కలలను సాకారం చేసే నాయకుడు కేసీఆర్ మాత్రమే అన్నారు. దేశోజు రవి అధ్వర్యంలో లో ,మహంకాళి శివ, ప్రసన్నశ్రవణ్, వంశీ, కార్తిక్, సాయి, ప్రసాద్ ,అశోక్ ,పవన్ ,సందీప్ ,సాయి, చింటు ,వెంకట్ ,రమేష్ ,మనిదీప్‌లతో పాటు వారి అనుచరులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం సత్యనారయణ రెడ్డి, జడ్పీటిసి సంజీవ నాయక్, చివ్వెంల వైస్ ఎంపిపి జీవన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి , పెన్ పహాడ్ ఎంపిపి నేమ్మాధి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే ఉద్యోగ,ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలన్నీ పరిష్కారం:మంత్రి

అతి త్వరలోనే ఉద్యోగ,ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలన్నీ పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.గురువారం స్థానికక్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2023 సంవత్సర క్యాలెండర్, వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆఫెడరేషన్ రాష్ట్ర నాయకులు దామెర శ్రీనివాస్, ఊట్కూరి జానకి రాములు,యర్రంశెట్టి చలమంద రావు,గద్దల చంద్రశేఖర్, జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు కస్తూరి కిషన్ ప్రసాద్,మామిడి అరవిందు,జిల్లా



నాయకులు గన్న శ్రీనివాస్,దంతాల జవహర్,నక్కపోతు శ్రీనయ్య,అక్కినపల్లి శ్రీనివాస రావు, తాటిపాముల శ్రీనివాస చారి,తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

ప్రజల,ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 8 నుండి 10 వరకు రాష్ట్ర రాజధానిలో జరగబోయే టీటియుడబ్ల్యూజె(హెచ్-143)రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ని మంత్రి గురువారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకోనప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య యాదవ్, కోశాధికారి బొజ్జ ఎడ్వర్డ్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పెద్దింటి శ్యాంసుందర్ రెడ్డి,కోశాధికారి పగిల్ల శేఖర్,రాష్ట్ర నాయకులు చల్లా చంద్రశేఖర్,జిల్లా నాయకులు ఊటుకూరి రవీందర్, రాపర్తి కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు

- రోడ్లను పరిశీలించిన మంత్రి

చివ్వేంల : ఫిబ్రవరి 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగే శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరకు అన్ని సౌకర్యాలు మౌలిక కల్పనకు కృషి చేయనున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు. గురువారం పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులు లింగమంతుల స్వామిని దర్శించుకుని క్షేమంగా వెళ్లే విధంగా మండలంలోని రోళ్లబండ తండ ఎస్సారెస్పీ కాలువ నుంచి సూర్యనాయక్ తండ, చివ్వేంల, మున్యానాయక్ తండ, ఖాసీం పేట, జాతీయ రహదారి ఎన్‌హెచ్365 తుల్జరావుపేట స్టేజ్ తిమ్మాపురం చందుపట్ల వరకు మంత్రి స్వయంగా కార్ డ్రైవింగ్ చేస్తూ రోడ్లను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరుగాంచిన లింగమంతుల స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భక్తులు క్షేమంగా వెళ్లే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, జెడ్పిటిసి సంజీవ్ నాయక్, జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణ, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు పుట్ట గురువేందర్, బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ భూక్య నాగు నాయక్, సర్పంచులు జాల మానస జయరాం, బోయిల కృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉట్కూరి సైదులు,నాయకులు అనిల్ నాయక్, రాజేష్ మాజీ రాజేష్ ,అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-మునగాల



మండలంలోని తిమ్మారెడ్డిగూడెం నుండి చెట్ల ముకుందాపురం వరకు వెళ్లే రహదారిని బీటీ రోడ్డుగా మార్చాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మిట్టగణ్పుల ముత్యాలు డిమాండ్ చేశారు. గురువారం అఖిలపక్షం ఆధ్వర్యంలో కోదాడలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు మూడు కిలోమీటర్ల పొడవు రోడ్డు గుంతల మయంగా మారిందన్నారు. తక్షణమే రహదారిని బీటీ రోడ్డుగా వేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య ను పరిష్కరిస్తానని హామీనిచ్చారని తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొండమీది గోవిందరావు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, తిమ్మారెడ్డి గూడెం సర్పంచ్ బూసి పెల్లి శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గోవింద్ రెడ్డి. అనంతుల సతీష్, మిర్యా ల సతీష్, ఉప్పల కోటయ్య, యల్లావు ల పాపయ్య, నరేష్, పాల్గొన్నారు.

ఫిజికల్ టెస్టులో ఉత్తీర్ణత సాధించడం సంతోషకరం

నవతెలంగాణ-కోదాదరూరల్



పోలీస్ ఉద్యోగాల ఫిజికల్ టెస్టులు ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషంగా ఉందని కోచ్, జాతీయ కమిటీ క్రీడాకారుడు నామా నరసింహారావు అన్నారు. గురువారం పట్టణంలోని కేఆర్ఆర్ కళాశాల మైదానంలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులను అభినందించి ఆయన మాట్లాడారు. గత రెండు నెలలు గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించామన్నారు. ఇంత భారీ సంఖ్యలో తమ వద్ద శిక్షణ పొందిన అభ్యర్థులు ఫిజికల్ టెస్టులో ఉత్తీర్ణులు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పట్టణంలోని కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఎస్ఐ పోలీస్ ఉద్యోగాల ఫిజికల్ టెస్టుకు శిక్షణ పొందిన 260 మంది అభ్యర్థుల్లో 215 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరందరు రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్నగర్ పట్టణంలో ఈనెల ఆరవ తేదీన జరగనున్న కేటీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను గురువారం హుజూర్నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితో కలిసి కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన ఉదయం 10.30కి మంత్రి కేటీఆర్ హుజూర్‌నగర్ చేరుకుంటారని, హుజూర్నగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఈఎస్ఐ హాస్పిటల్‌ను, పలుఅభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు 10.30కే చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి, మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ రామలింగారెడ్డి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చిట్యాల అమర్నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, కడియం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడులు బలోపేతం కావాలి

నవతెలంగాణ-పాలకీడు



సర్కార్ బడులు బలోపేతం కావాలని, నిర్వీర్యం కాకుండా కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్థానిక ఎంపీపీ గోపాల్‌నాయక్ అభిప్రాయపడ్డారు. మండలంలోని ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ నిధుల నుండి మంజూరైన, సైన్స్ పరికరాలను ఎంపీపీ అధ్యక్షతన పంపిణీ చేశారు. జెడ్పీటీసీ మాలోతు బుజ్జి మోతిలాల్‌నాయక్ నిధుల నుండి మండలంలోని 3 పాఠశాలల్లో సైన్స్ ప్రయోగశాలకు రూ .4 లక్షలు కేటాయించారు. వరుసగా పాలకీడు పాఠశాలకు రూ 1.5 లక్షలు, బొత్తల పాలెం రూ 1.5 లక్షలు, జాన్ పహాడ్ ప్రభుత్వ పాఠశాలకు రూ.1 లక్ష చొప్పున కేటాయించారు. గురువారం సైన్స్ పరికరాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలునాయక్, భరణి కుమార్, శ్రీరామ్‌రెడ్డి, బెట్టేతండా సర్పంచ్ మాలోత్ మోతిలాల్ నాయక్ , బైరెడ్డి జితేందర్ రెడ్డి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ -చివ్వేంల



గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం చివ్వేంల వార్షిక పరిశీలన ఆస్మికంగా ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జి. సురేష్ రికార్డు లను పరిశీలించారు . రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి , ఎంపీవో గోపి, విజయకుమారి, సీనియర్‌అ సిస్టెంట్ శ్రీధర్ నాయుడు, టైపిస్ట్ మల్లేష్, సీసీ నాగేశ్వర్ రావు, జూనియర్ అసిస్టెంట్ ప్రియాంక, దిలీప్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
శుక్రవారం 06 జనవరి 2023



పరిశ్రమల సమస్యలు పరిష్కారం కోసం ఫెసిలిటేషన్ కౌన్సిల్ ఏర్పాటు

- జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీలక్ష్మి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

పరిశ్రమల మధ్య నెలకొన్న సమస్యలపై త్వరితగతిన పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ప్రాంతీయ సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఫెసిలిటేషన్ కౌన్సిల్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కౌన్సిల్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా, హైదరాబాదు జిల్లాకు చెందిన సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు తమకు సంబంధించిన బకాయిల చెలింపుకోసం ఆర్జీలు దాఖలు చేసుకోవచ్చునని, ఆర్జీ సక్రమమైనదిగా నిర్ణయమైతే కేస్ గా కౌన్సిల్ లో విచారించనున్నట్టు తెలిపారు. ఈ కౌన్సిల్ కు న్యాయ అధికారాలు కల్పించబడ్డాయని, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు ఈ కౌన్సిల్ కు చైర్మెన్‌గా వ్యవహరిస్తారని తెలిపారు.

ఎమ్మెల్యేను పైళ్ల శేఖర్ రెడ్డిని కలిసిన కంచర్ల

నవతెలంగాణ - భువనగిరి



భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డిని గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ ,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి కలిసిశారు. సన్మానించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

ఆర్టీసీని ప్రయివేటుపరం చేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ -భువనగిరి



రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని కుదించే ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. గురువారం జిల్లాకేంద్రంలోని సుందరయ్య భవనంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ, మండల కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిన్న మొన్నటి దాకా ఆర్టీసీ సి అప్పుల పాలయ్యిందని ప్రచారం చేసి, ఇప్పుడు యాజమాన్యం తీసుకుంటున్న చర్యల వల్ల నష్టాలు తగ్గుతున్నాయని అంటున్నారని అన్నారు. ఆర్టీసీకి బడ్జెట్‌లో రూ.1500 కోట్ల కేటాయించారు కానీ సంస్థకు ఇవ్వాల్సిన సొమ్ము ఎంత అనేది చెప్పడం లేదన్నారు. ఆర్టీసీని ప్రయివేటు చేయడం కోసం 2019లోనే కసరత్తు ప్రారంభించారన్నారు. నష్టాల పేరుతో ప్రచారం చేస్తూ ఇప్పుడు ప్రయివేటు పరం చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసిందన్నారు. దీనివల్ల ఆర్టీసీని మరింత దెబ్బతీసే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. సంస్థలో 8357 ఆర్టీసీ బస్సులు ఉండగా వాటి సంఖ్యను 5272 తగ్గించాలని సంస్థ చూస్తుందన్నారు. 2103 గా ఉన్న అద్దె బస్సులను 3437 పెంచాలని చూస్తుందన్నారు. 49733 ఉన్న ఉద్యోగులను 24652 మందిని ఇంటికి పంపాలని కుట్ర చేస్తోందన్నారు. ఇంకా రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రయివేటుపరం చేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్టీసీని ప్రయివేటు పరం చేయడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలు ధరలబారాన్ని మోయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. బస్సు చార్జీల పెంపుతో కొంత భారం మోస్తున్న ప్రజల మీద ప్రయివేట్‌పరం అనే భారాన్ని మోపడం సరైన విధానం కాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, మద్దెల రాజయ్య, ఎండి పాషా, జెల్లల పెంటయ్య, బూర్గు కృష్ణారెడ్డి, బబ్బూరి పోశెట్టి, బొడ్డుపల్లి వెంకటేష్, గుంటోజు శ్రీనివాసచారి, గుండు వెంకటనర్సు, గంగాదేవి సైదులు, బండారు నర్సింహ, బోలాగాని జయరాములు, అవ్వారు రామేశ్వరి, రాచకొండ రాములమ్మ, గడ్డం వెంకటేష్, ఎంఏ ఇక్బాల్, వనం ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

నవతెలంగాణ -మోత్కూర్



ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి అన్నారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన ఆ పార్టీ కార్యకర్త పారుపెల్లి పెంటయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. భౌతిక కాయాన్ని యాదగిరి సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో పెంటయ్య నిబద్ధతతో పనిచేశారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, గ్రామశాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ- ఆలేరుటౌన్



పట్టణంలోని 11, 12 వార్డుల్లో సీసీరోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్‌చైర్మెన్ వస్పరి శంకరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో పట్టణంలో అన్ని విధాల అభివృద్ధిపరి చేందుకు కృషి చేస్తానమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, 11వ వార్డ్ కౌన్సిలర్ జూకంటి. శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్ బారాస నాయకులు జలి నరసింహులు, ముదిగొండ శ్రీకాంత్ ,ఆలేటి అనిల్ కుమార్, జూకంటి. ఉప్పలయ్య, జూకంటి. శంకర్,చిమ్మి. శివమలు పాల్గొన్నారు.

వార్డుల్లో సమస్యలు అడిగి తెలుసుకున్న శంకరయ్య

మున్సిపాలిటీలోని వార్డుల్లో ఆ సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బేతి రాములు, బి ఆర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, ఎండి ఫయాజ్, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మడిగల స్థలం పరిశీలన

పట్టణకేంద్రంలోని జాతీయ రహదారి పక్కన, రైల్వే స్టేషన్ ముందుగల నేలమట్టం చేసిన మడిగల స్థలాన్ని గురువారం మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య పరిశీలించారు. త్వరగా పనులను చేయాలని కాంట్రాక్టర్‌కుసూచించారు.

ట్రాన్స్‌పోర్ట్ సంఘర్ష యాత్రను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఈ నెల8న యాదగిరిగుట్ట పట్టణానికి వస్తున్న ట్రాన్స్ పోర్ట్ కార్మికుల రాష్ట్ర సంఘర్ష యాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం యాదగిరిగుట్ట లో కార్ల అడ్డా వద్ద యాత్ర పోస్టర్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,నూతన మోటారు వాహన చట్టం-2019 ని సవరించాలని,అడ్డాల స్థలాలు,పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 8న జరిగే బహిరంగ సభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ యాత్ర లో ట్రాన్స్ పోర్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు యస్ వీరయ్య,పుప్పాల శ్రీకాంత్ లు పాల్గొంటున్నారనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు బబ్బూరి పోశెట్టి,మండల కన్వీనర్ సుబ్బూరు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు పుప్పాల గణేష్, స్థానిక కార్ల అడ్డా యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కోట ఉపేందర్, బాబా,క్రిష్ణ,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్సింహులు

నవతెలంగాణ- ఆలేరురూరల్



కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతందానికి నష్టం కలిగించే నల్ల చట్టాలను దొడ్డి దారిన పార్లమెంటులో ప్రవేశపెట్ట ప్రయత్నం చేస్తుందని, వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మంగ నర్సింహులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం విద్యుత్ సంస్కరణల తెచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నప్పటికీ కేంద్రం ఉచిత విద్యుత్‌కు మంగళం పాడేందుకు రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తుందన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగానికి ఉచిత విద్యుత్ అందజేయాలన్నారని డిమాండ్ చేశారు. పార్లమెంటులో కనీసం మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షుడు పిక్క , మండల నాయకులు బండ శ్రీనివాస్ ,భాస్కర్ ,అశోక్. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యార్థినులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరోజినిదేవి తెలిపారు. గురువారం చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థినులు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వర్తించారు. డీఈఓగా చైతన్య, సెక్రటరీగా తేజస్విని, డిప్యూటీ సెక్రటరీగా పూజిత, ప్రిన్సిపాల్‌గా హర్షిత బాధ్యతలు చేపట్టారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సరోజినిదేవి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాదవ కులస్తుల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చౌటుప్పల్



పట్టణకేంద్రంలోని శ్రీ మల్లిఖార్జునస్వామి దేవాలయ ఆవరణలో గురువారం యాదవ కులస్తుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మల్లిఖార్జునస్వామి దేవాలయ అధ్యక్షులు ఆవుల యేసుయాదవ్ మాట్లాడారు. ఏప్రిల్ నెలలో శ్రీ మల్లిఖార్జునస్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. యాదవులందరూ తమ సహాయ సహకారాలు అందించి, విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బండారు నర్సింహ, చిలకల శ్రీనివాస్‌యాదవ్, ఆవుల ఇస్తారి, సత్తయ్య, గుణమోని వీరయ్య, ఎర్రసాని విజయ్‌కుమార్, సతీశ్, నల్ల పర్వతాలు, మార్గం ఎల్లయ్య, జాల అంజయ్య, నల్ల బాబు, మార్గం శివ, నల్ల శంకర్, నెల్లికంటి నర్సింహ, మల్లేశ్, ఫక్కీర్, స్వామి పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వెటర్నరీ డాక్టర్ శ్రవణ్ కుమార్ అన్నారు. మండలంలోని గుండ్లబావి గ్రామంలో దివిస్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని గేదెలకు, ఆవులకు,మేకలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దిటి హేమలత చంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాబు, వార్డు సభ్యులు వెంకట్ రెడ్డి, దివిస్ సిఎస్ఆర్ ఇన్చార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్. సాయి కృష్ణ, జి.వెంకటేశ్వర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ - చౌటుప్పల్‌రూరల్



మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులందరికీ ఇవ్వాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,మండల కమిటీ సభ్యులు మీసాల శ్రీను లు కోరారు.చౌటుప్పల్ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దండు మల్కాపురం గ్రామంలో ఇండ్ల కోసం 189 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇందులో 69 మందిని అధికారులుగా గుర్తించారు. కానీ అనర్హులుగా గుర్తించిన వారిలో కూడా అర్హులు ఉన్నారని అన్నారు. డ్రా పద్ధతిలో కాకుండా గ్రామ సభ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరారు.వినతి పత్రం అందచేసిన వారిలో మండల కమిటీ సభ్యులు బోయ యాదయ్య,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు దండ అరుణ్ కుమార్,నాయకులు మహేష్, మానే సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి కోట వద్ద పరిసరాలు శుభ్రం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కమిషనర్ , చైర్మన్, వైస్ చైర్మన్ ఆదేశాల మేరకు పారిశుధ్య కార్మికులందరూ భువనగిరి కిల్లా మీద ఉన్న వ్యర్థాలు ప్లాస్టిక్ కవర్లను తొలగించి, శుభ్రపరచినట్లు భువనగిరి ఖిలా సిబ్బంది ఆవుల వినోద్ కుమార్ తెలిపారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపాలిటీ బ్రాండ్ అంబాసిడర్ అన్వితారెడ్డి, ఖిలా సిబ్బంది వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్సడు వేతనమివ్వాలి

నవతెలంగాణ -భూదాన పోచంపల్లి



ఆశాలకు ఫిక్సడు వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఆశాలకు ఫిక్సుడ్ వేతనాలు లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి వారికి ఫిక్సడు వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 18 నుండి నిర్వహించే కంటి వెలుగు పనికి అదనంగా డబ్బులు చెల్లించాలన్నారు. నేడు ఉదయం పోచంపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో స్కీం వర్కర్లందరూ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు

ఆంజనేయ గౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ -ఆలేరురూరల్



తెలంగాణ రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ప్రమాణ స్వీకార ఉత్సవంలో ఆలేరు బీఆర్ఎస్ నాయకులు గురువారం పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపి సన్మానించారు .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్,, యువజన విభాగం ఆలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి చీర బోయిన వెంకటేష్, మండల సెక్రటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, షారాజీపేట ఉపసర్పంచ్ కంతి మహేందర్ ,వార్డు సభ్యులు పసుపుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగో రోజు అధ్యయనోత్సవాలు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న అధ్యయ నోత్సవాలు గురువారం కు నాలుగు రోజు కు చేరుకున్నాయి ఉదయం దివ్య ప్రబంధ పారాయణం పారాయణ ికులతో నిర్వహించారు. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి ని వెన్న ముద్దుకృష్ణుడిగా అలంకారం చేసి భక్తులకు దర్శనం కొరకు ఆలయ ప్రాకారంలో ఊరేగింపు వేడుక చేపట్టారు.సాయంకాలం ఆలయంలో నిత్య ఆరాధనలు అనంతరం ఉత్సవాల్లో భాగంగా ఖాళీయమర్దనుడి గా నరసింహుడు భక్తులకు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి ,కార్యనిర్వహణాధికారి ఏన్ గీత ,పర్యవేక్షకులు ,ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీబీచైర్మెన్ మహేందర్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



డీసీసీబీచైర్మెన్ గంగిడి మహేందర్ రెడ్డిని మండల కేంద్రంలో గురువారం మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, వార్డ్ కౌన్సిలర్ కందుల శ్రీకాంత్ సన్మానించారు. నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మెన్ గ్యాదపాక నాగరాజు, పీఏసీఎస్ చైర్మెన్ మొగులగాని మల్లేష్, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కొలన్‌పాక సర్పంచ్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి, ఆర్టీఏ మెంబెర్ పంతం కృష్ణ, జింకలా రామకృష్ణ,పత్తి వెంకటేష్,ఎర్ర దేవదానం,6వ వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్, తదితరులు పాల్గొన్నారు.



పక్షులు అంతరిస్తే మానవ మనుగడకు ముప్పు

నవతెలంగాణ -రామన్నపేట

పక్షులు శ్రమకూ ఐక్యతకూ ప్రతీకలు, పర్యావరణ పరిరక్షకులు, పక్షులున్న చోట అడవులు జలాశయాలు వర్ధిల్లుతాయి, పక్షులు అంతరించడంతో మానవాళి అనేక ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జీవశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జాతీయ పక్షుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకటితో పోల్చిచూస్తే ప్రస్తుతం వందల రకాలపక్షులు అంతరించి పోయాయని, పక్షులు అంతరించడం మానవాళికి తీవ్ర ప్రమాదమని, పక్షుల సంరక్షణకు ప్రతి ఒక్కరం కృషిచేయాలని కోరారు. అధ్యాపకులు శ్రీకాంత్, ఇందిర మాట్లాడుతూ వాతావరణంలో వచ్చినఅవాంఛనీయ మార్పుల మూలాన పక్షుల సంతతి నశిస్తుందన్నారు. జీవశాస్త్రాల విభాగాధిపతి డా.యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జువాలజీ అధ్యాపకులు డా.బ్రహ్మం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక లక్ష్మీ కళ్యాణ మండపంలో గురువారం చేనేత జాతీయ చేనేత ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వ్యవస్థాపక అధ్యక్షుడు తిరందాసు వేణుగోపాల్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రాపోలు వెంకటేశ్వర్లు, కోశాధికారి చిలువేరు బిక్షం, కొంగరి నారాయణ, బ్రహ్మం, పిల్లలమర్రి రవికుమార్, వినోద్, రావిరాల శ్రీనివాస్, ప్రసాద్, శ్రీనివాస్, నరేష్, శ్రీలత, చంద్రశేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే ద్వితీయ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లగొండ



టీయూడబ్ల్యూజే ద్వితీయ రాష్ట్ర మహాసభ, ఐజేయు పదవ ప్లీనరీ, ఈనెల 8, 9, 10 తేదీలలో జరిగే మహాసభ పోస్టర్‌ను గురువారం శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్‌గౌడ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8 ఆదివారం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే మహాసభకు జర్నలిస్టులంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, సిటీ కేబుల్ ఎండీ.మామిడి దుర్గాప్రసాద్, చిన్న పత్రిక సంఘం అధ్యక్షుడు యనమల రమేష్‌బాబు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అల్లి మల్లేష్ యాదవ్, కేతపల్లిసుధీర్ కుమార్, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, దండేపల్లి రవికుమార్, గంగాధరి వెంకటేశ్వర్లు, మదనాచారి, అశోక్‌కుమార్, కట్ట శ్రీనివాస్, సలీం, నకరికంటి శ్రీనివాస్, కంది సూర్యనారాయణ, చంద్రశేఖర్, కంది వేణు, ముచ్చర్ల శ్రీనివాస్, పెద్దగోని మధు, శోభన్‌బాబు, వెంకట్ రెడ్డి, ప్రసాద్, అమ్మ రవి, బుర్రి ప్రవీణ్, వెంకట్, మధు, రమేష్, కత్తుల యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో వంద పడకల టెండర్‌కు పిలవాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



దేవరకొండలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో వంద పడకలు ఉన్నప్పటికీ కేవలం 75 పడకలకే టెండర్ పిలవడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, తక్షణమే మిగతా 25 బెడ్‌లకు టెండర్ పిలవాలని ఏఐటీయూసీ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ మోతిలాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండలో ఆస్పత్రికి పేషెంట్లు ఎక్కువగా వస్తారని, హాస్పటల్ శుభ్రంగా ఉండాలంటే శానిటేషన్ సిబ్బంది కూడా తగినంత మంది ఉండాలన్నారు. ప్రస్తుతం 45 మంది కార్మికుల పనిచేస్తున్నారని 75 బెడ్ లకు టెండర్ రావడం వల్ల 15 మందిని తొలగించాల్సి వస్తుందని లేదా వేతనం తక్కువగా ఇవ్వాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పునపరిశీలన చేసి 100 బెడ్‌లకు టెండర్ అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రామేశ్వరమ్మ, ప్రణయ్, సునీత, రాములమ్మ, జయమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న డాక్టర్‌కు సన్మానం


నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత ఐదేండ్లు మండల ప్రజలకు తన విశిష్ట సేవలను అందించి పదోన్నతి పై చింతపల్లి మండలానికి బదిలీపై వెళ్ళిన డాక్టర్ సయ్యద్ ఇక్బాల్‌కు గురువారం నాంపల్లి పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మండలంలోని పత్రిక విలేకరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పీహెచ్సికి నూతనంగా నియమింపబడిన డాక్టర్ మోనికరెడ్డి, డాక్టర్ ఇస్రత్ ఉన్నిసలను శాలువాలతో సన్మానించి ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

నవతెలంగాణ-పెద్దవూర



వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని డాక్టర్ కొమ్మగాని నగేష్ తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం నిర్వహించిన ఆశావర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే బాధితులకు బాధ్యతగా వైద్య సేవలు అందించి, రోగులకు భరోసా కల్పించాలన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది విధిగా సమయానికి విధులకు హాజరు కావాలని తెలిపారు. గ్రామాల్లో ఆశాలు, ఏఎన్ఎంలు, గర్భిణులకు కేసీఆర్ కిట్ తదితర అన్ని విషయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పీహెచ్‌సీలో అందుబాటులో ఉన్న పరీక్షలు చేయాలని, శాంపిల్స్ సేకరించి టీ డయాగ్నొస్టిక్ హబ్‌కు పంపాలని చెప్పారు. ఏఎన్ఎంలు, సూపర్ వైజర్లు, ఫార్మాసిస్ట్, ఇతర సిబ్బంది వారి విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అంబ భవాని లిఫ్టుతో నేరడుగొమ్ము సస్యశ్యామలం

- సీఎం కేసీఆర్‌తోనే గ్రామాలాభివృద్ధి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చందంపేట



అంబ భవాని లిఫ్టుతో నేరడుగొమ్ము మండలం సస్యశ్యామలమవుతుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఊరు మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమంలో భాగంగా నేరడుగొమ్ము మండలం బచ్చాపురం గ్రామంలో రూ.20లక్షల, పెద్దమునిగల్ గ్రామంలో రూ.20లక్షల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.184.56 కోట్లతో అంబ భవాని లిఫ్టు పనులు జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మనాయక్, జడ్పీటీసీ కేతవత్ బాలు, పీఏసీఎస్ చైర్మెన్ ముక్కమల్ల బాలయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరపతయ్య, వైస్ ఎంపీపీ అరేకంటి రాములు, ఎంపీటీసీ వాంకునవత్ బిక్కు, సర్పంచులు కేతవత్ విజయజవహర్లాలు, పంబలా అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శి కేతవత్ రవీందర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ వాడిత్య బాలు, పల్స వెంకటయ్య, బైరెడ్డి కొండల్‌రెడ్డి, బోడ్డుపల్లి కృష్ణ, కుంభం నరేష్‌గౌడ్, ఏలుక రాములు, శ్రీపతి అంజయ్య, బషీర్, దూడ బావోజి, భారత్, ముక్కమల్ల సాయన్న, వంకూనవత్ నాగునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరాలన్ని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



కీర్తి శేషులు నోముల నర్సింహయ్య 67 వ జయంతి సందర్భంగా ఈ నెల 8న హాలియా పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో అత్యాధునిక వైద్య నిపుణులచే ఉచిత వైద్యం శిబిరం ఎన్ఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ ఆఫీస్ వద్ద మెగా వైద్య శిభిరానికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాబురావు నాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ గుండాల రవి, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు బూడిద హరికృష్ణ, మండల యువజన అధ్యక్షులు జాటావత్ రమేష్ నాయక్, మండల రైతు అధ్యక్షులు పగడాల పెద్దరాజు, మండల ఉపాధ్యక్షులు చావ్వ నాసర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు శాగం అంజిరెడ్డి, గ్రామ రైతు అధ్యక్షుడు శాగం కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఆర్ ఆగ్రోవిట్ కంపెని వాహనాలను అడ్డగించిన రైతులు

తమ పొలాలగుంట కంపెనీకి వెళ్లే దారి లేదంటూ ఆందోళన

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని పోలేపల్లి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 240, 224 మధ్య భూముల ల్లో రైతులు పలకంటి నారయ్య, పడకంటి కృష్ణయ్య, పలకంటి బక్కయ్య, పలకంటి వీరమ్మ, పడకంటి కృష్ణయ్య, పడకంటి యాదయ్య మొదలైన రైతుల భూముల నుండి అక్రమంగా కంపెనీ బండ్లు వెళ్లడం చాలా బాధాకరమని వృద్ధ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఐఎంఆర్ ఆగ్రోవిట్ కంపెనీ వాహనాలను రైతులు అడ్డగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతుల పట్టా భూముల నుండి ఐ.ఎమ్.ఆర్ కంపెనీకి అక్రమ దారికి తాసిల్దార్, మండల ఆర్.ఐ సర్వేర్లు, కంపెనీకి అనుకూలంగా సర్వే రిపోర్ట్ (పంచనామా) ఇచ్చారని ఆరోపించారు. వారి దారికి అనుమతి ఇచ్చినట్లు కంపెనీ యాజమాన్యం చెబుతున్నారని, అట్టి పంచనామాను అడ్డుపెట్టుకొని రైతుల భూముల మధ్యన కంపెనీకి అక్రమంగా రోడ్డును వేస్తున్నారని రైతులు తెలియజేశారని, ఇదివరకే మండల తహసీల్దార్ సర్వే నివేదికలో నెంబర్ 240 మరియు 224 మధ్యన నక్ష్య ప్రకారం ఎలాంటి కాలిబాట గానీ,ఎడ్ల బండి బాట గానీ, ఎలాంటి రహదారి లేదని నివేదికను సమర్పించారన్నారు. కంపెనీ యాజమాన్యానికి చట్ట విరుద్ధంగా మండల తహసీల్దార్, ఆర్.ఐ, సర్వేయర్లు కుమ్మకై కంపెనీ యాజమాన్యం చూపిన ప్రలోభాలకు లొంగి రైతుల భూములగుండా దారికి అనుమతులు ఇచ్చి, పోలీసుల చేత అక్రమ కేసులు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు కంపెనీలు తయారు చేస్తున్నప్పటికీ పై అధికారులు చేతివాటం ఉండకుండా ఉంటుందని రైతులు ఆరోపించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ బొక్కల కంపెనీ, తౌడు కంపెనీలపై చర్య తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, నల్గొండ జిల్లా కలెక్టర్ తక్షణమే కంపెనీ అనుమతులు రద్దు చేయాలని రైతులు కోరుతున్నారు. రైతుల భూముల నుండి అర్ధరాత్రి వేళ కంపెనీ బండ్లు వెళ్లడంతో పంటలు పూర్తిగా ఈ సంవత్సరం మొత్తం పంట వేయకుండా అయిపోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

నాంపల్లి పీహెచ్‌సీకి ఇద్దరు డాక్టర్లు నియామకం

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతనంగా నియమింపబడిన డాక్టర్ మోనికరెడ్డి, డాక్టర్ ఇస్రత్ ఉన్నిసా గురువారం తమ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన డాక్టర్ సయ్యద్ ఇక్బాల్ చింతపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన ఉద్యోగ నియామకాలలో వారు ఉద్యోగాలు పొందినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు.



గ్రామపంచాయతీ భూమిని ఆక్రమిస్తే చర్యలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలో ఏర్పాటు చేసినటువంటి వెంచర్లలలో గ్రామపంచాయతీకి కేటాయించిన గ్రామపంచాయతీ భూమిని ఆక్రమిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కొండమల్లేపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని జేబీ వెంచర్లో గత 20 సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీకి కేటాయించిన భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడంతో సర్పంచి పాలకవర్గం అడ్డుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు గ్రామపంచాయతీకి కేటాయించినటువంటి భూమిని కబ్జా చేసిన ఆక్రమించుకున్న అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీలైనంత త్వరలో గ్రామపంచాయతీ స్థలాలకు కంచెలు ఏర్పాటు చేస్తామని అన్నారు .వీరి వెంట మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, ఏ శేఖర్, ఎం యాదయ్య, రావుల సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కొప్పరి వెంకటయ్య రాజమణిల కూతురు అశ్విని గుండె జబ్బుతో బాధపడుతూ చికిత్సకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. అశ్విని తండ్రి గతంలోని అనారోగ్యంతో మృతి చెందడాడు. తల్లి పక్షవాతంతో మంచాన పడిండి. ఈ తరుణంలో చింతపల్లికి చెందిన నాయకులు అయితమోని ధనరాజ్, మహమ్మద్ రంజాన్‌ల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పూల యాదయ్య ముదిరాజులు అశ్విని ఆసుపత్రి ఖర్చులు నిమిత్తం గురువారం రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు .

నర్సరీల ఏర్పాటులో నిర్లక్ష్యం చేయవద్దు

నవతెలంగాణ-పెద్దవూర



నర్సరీల ఏర్పాటులో ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని, లక్ష్య సాధనలో ముందుకెళ్లాలని జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దవూర గ్రామ పంచాయతీని ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా శాశ్వతంగా ఏర్పాటు చేస్తున్న హరితహరం నర్సరీ ప్లాంటేషన్ పనులను, పంచాయతీ ఆవరణలో ఉన్న చెట్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎలాంటి మొక్కలు కోరుకుంటున్నారో, అవే మొక్కలు పెంచాలని, అలా చేస్తే ప్రజలు ఇష్టంగా పెంచుతారని అప్పుడే ప్రభుత్వం లక్ష్యం వందశాతం నెరవేరుతుందని తెలిపారు. ఈయన వెంట ఎంపీడీఓ విజయకుమారి, సర్పంచ్ నడ్డి లింగయ్య ఉన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ -బొమ్మలరామరం

మండలంలోని సోలీపేట గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ పూడురి నవీన్ గౌడ్ గురువారం ప్రారంభించారు. రూ.25 లక్షలతో పనులు చేపట్టినట్టు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చీర్ల రాజు, దొంతుల నవనీత,కొక్కొండ నరేందర్ రెడ్డి,ములుగు వెంకట లక్ష్మీ, మాంధాల స్వామి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుతల రమేష్ గౌడ్, నాయకులు చిలువేరు నారాయణ రెడ్డి, పూడురి ఆంజనేయులు గౌడ్, గొల్లపల్లి పోశం రెడ్డి,జూపల్లి సురేష్,కరుణాకర్, గంగా ప్రసాద్,జహంగీర్,బాగ్య, పాల్గొన్నారు

.క్యాలెండర్లు పంపిణీ

నవతెలంగాణ -భువనగిరి రూరల్

మండలంలోని అనంతారం గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సామల వెంకటేష్ తెలుగు క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొట్టు మల్లేశం, మచ్చ కృష్ణ, చింతల నర్సిరెడ్డి, మధిర వినోద్ , కొంగల వెంకటేష్ సల్ల శీను ,పబ్బాలా అశోక్, బొడ్డు మల్లేష్, కళ్లెం పద్మా రెడ్డి , కదురు ఆంజనేయులు, ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను రాష్ట్ర కార్యదర్శి చిలుక శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా బాధ్యులు జైని వెంకటేశ్వర్, ఆలేరు మండల శాఖ అధ్యక్షులు యెడ్ల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాల్నీ మధు, నాయకులు జూకంటి శ్రీధర్, మాలి వేణు, దూడల వెంకటేశ్, బాలమని పాఠశాల ఉపాధ్యాయ బృందం మంద సోమరాజు, యోగేశ్వర్ రావు, శేఖర్, శ్యామసుందరి, సాంబశివ, తదితరులు పాల్గొన్నారు.

విప్లవోద్యమాలు నిర్మించిన కట్ట నరసింహారెడ్డి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పీడిత ప్రజల విముక్తి కొరకు విప్లవ ఉద్యమాలు నిర్మించిన వీరుడు కట్ట నరసింహారెడ్డి అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం టి ఎన్ జీ ఓ భవనం లోసీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు,టంగుటూరు గ్రామ మాజీ సర్పంచ్ అమరుడు కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి (కట్ట నర్సన్న) 34 వ,వర్ధంతి సందర్భంగా బహిరంగ సభ ను నిర్వహించారు. .ముందుగా కామ్రేడ్ కట్ట నర్సన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. . జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ చిర బోయిన రాజయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,ప్రజా సంఘాల జిల్లా నాయకులు సంచు యాకు బ్,ఆర్ సీత, తమ్మడి మాధవి,పద్మ శశిరేఖ,తమ్మడి ఉమామహేశ్వరి,గడ్డం పద్మ,డొంకెన శ్రీహరి, పి రాఘవరెడ్డి,సాదుల శ్రీకాంత్ సుంచు రాములు, కొమ్మిడి గోపాల్ రెడ్డి,ఒగ్గు మల్లయ్య, పద్మ సుదర్శన్,తమ్మడి రమేష్ు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు వైద్య సేవలు అందించాలి

నవతెలంగాణ -ఆలేరు రూరల్

డాక్టర్లు చుట్టుపక్కల ప్రజలకు వైద్య సేవలు అందించి రోగాల బారిన పడకుండా చూడాలని వైయస్సార్‌టిపి ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గ్యార నరేష్ పిలుపునిచ్చారు .గురువారం మండలంలోని షారాజీపేట పీహెచ్‌సీని సందర్శించి మాట్లాడుతూ ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాము గౌడ్ వర్ధంతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో రాము గౌడ్ వర్ధంతిని నిర్వహించారు. బీఆర్ఎస్ మండల మజీ అధ్యక్షులు, మాజీ నందనం సర్పంచ్ మారగోని రాము గౌడ్ ఆరో వర్ధంతిని రాము గౌడ్ కూతురు మారగోని లహరి గౌడ్ వారి కుటుంబ సభ్యులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు బంధువులు టిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మట్ట నగేష్ గౌడ్, వార్డ్ సభ్యులు ఎల్లంల వెంకటేశం, టిఆర్ఎస్ నాయకులు సుర్వంగా భాస్కర్‌పాల్గొన్నారు

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండలంలోని సంగెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు మిరియాల దామోదర్ అధ్యక్షతన గురువారం నాడు ఘనంగా నిర్వహించినారు. ఉపాధ్యాయునిలు కె శాంత కుమారి, సిహెచ్ సుజాత, ఈ స్వర్ణలత, ఆర్ ప్రభావతి, ఆర్ శోభ, పార్వతి లను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 19వ శతాబ్దంలో మనువాద భావాలు కొనసాగిన కాలంలో కూడా మహిళా విద్య కోసం అహర్నిశలు ప్రయత్నించిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసులు, టి భాస్కరరావు, ఎస్ వెంకట్ రెడ్డి, సిహెచ్ వెంకటస్వామి, ప్రకాష్, మచ్చేందర్, అశోక్ పాల్గొన్నారు

రామన్నపేట : ఆధునిక చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మండల రిసోర్స్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, విద్యాభివృద్ధి కోసం సమాజం నుండి తీవ్ర సంఘర్షణలు, బహిష్కరణలు, అవమానాలు ధైర్యం గా ఎదుర్కొని చదువులు ప్రసాదించిన ఆధునిక చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. సావిత్రిబాయి పూలేజన్మదినాన్ని అధికారికంగా నిర్వహించాలని జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ కాంప్లెక్స్ కార్యదర్శి కే లలిత, పి శ్రీవాణి, ఆర్ శ్రీలత, ఎన్ విజయ, జే సైదులు రెడ్డి, వి. సేవా సాధు, రవి, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-తుర్కపల్లి



స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. గురువారం తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆశావర్కర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలవుతున్నా స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. స్కీం వర్కర్లను చట్ట పరిధి లోనికి తీసుకొచ్చేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిరాకరిస్తున్నాయన్నారు. నేడు 6న జరిగే దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయాలని స్కీం కార్మికులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, ఆశ వర్కర్లు బాలమణి భాగ్యలక్ష్మి వరమ్మ వరలక్ష్మి అంజమ్మ మంజుల వనజమ్మ మంగ్య లత సుప్రజ తదితరులు పాల్గొన్నారు

ఆలేరురూరల్ : స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య,, ఆలేరు పట్టణ కన్వీనర్ మురిగాడి రమేష్ అన్నారు .గురువారం మండలంలోని టంగుటూరు గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ముందు స్కీం వర్కర్లకు సంబంధించిన కరపత్రాలనువిడుదల చేసి మాట్లాడారు. స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 6న ఎమ్మార్వో ఆఫీస్ ముందు జరిగే నిరసనను జయప్రదం చేయాలని కోరారు ..ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మ, సుధారాణి ,రాజమణి, లక్ష్మీ ,సంతోష ,యాదలక్ష్మి ,కావ్య ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : వైద్య సిబ్బందితో సమానంగా పనిచేస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ. 26వేలు ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ గోరిగే సోములు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండలంలోని మునిపంపుల గ్రామ పి హెచ్ సి లో ఆశా వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్త నిరసన కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లను ప్రభుత్వం చేశారు. ఈనెల అరుణ జరగబోయే దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు దుర్క నరసింహ, నకరికంటి రాము, ఆశ వర్కర్స్ సుమలత, సునీత, అనిత, శోభ, మమత, జానకి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిఫూలే పురస్కారాలు

నవతెలంగాణ - భువనగిరి



సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు గురువారం సావిత్రి బాయి పురస్కారాలు అందజేశారు. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే, మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ లాంటి మహనీయులు సమాజంలో అసమానతలు తొలగించేందుకు పోరాటాలు చేశారన్నారు. దీంతో భారత రాజ్యాంగం ద్వారా సమానత సాధించి పెట్టారు. భారత రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందించుటకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయడంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల పాత్ర ఎంతో ఉందని, సమాజం సామాజిక న్యాయ సాధనలో సంఘం ముందుండాలని కోరారు. మహిళా ఉపాధ్యాయుల ద్వారా సమాజం మార్పు చెందాలని ఆకాంక్షించారు. మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం హర్షణీయమని, ఈ కార్యక్రమం నిర్వహించినందుకు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయు సంఘాన్ని అభినందించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, మహిళా ఉపాధ్యాయులను గౌరవించి సమాజంలో మంచి విలువలు పెంచాలని ఉపాధ్యాయులను కోరారు.జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణరెడ్డి మాట్లాడుతూ, మహిళా ఉపాధ్యాయుల ద్వారానే గుణాత్మకమైన మార్పులు సంభవిస్తాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి బిక్షపతి మాట్లాడుతూ, మహనీయుల ఆశయ సాధనలో ముందుంటామని అన్నారు. ఉపాధ్యాయ సమస్యల సాధనకు నిరంతరం కృషి చేస్తామని, సామాజిక న్యాయ పోరాటంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ముందుంటారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు తొంట సత్యనారాయణ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవంలో పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయినిలకు శుభాభినందనలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బండారు రవివర్దన్ మాట్లాడుతూ, మట్టిలోనే మాణిక్యాలుంటాయని, రాయిని రత్నాలుగా మార్చేది విద్య మాత్రమేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగటి వెంకటేశ్, జిల్లా సహధ్యక్షులు శ్రీనివాసులు, కనకయ్య, జిల్లా కార్యదర్శులు రమేష్, నరాల క్రిష్ణ, గంటెపాక స్వామి, జిల్లా కోశాధికారి కృష్ణయ్య, కక్ష్య, భువనగిరి డివిజన్ అధ్యక్షులు పాల్వాయి వెంకన్న, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు మేడి యాదయ్య , రాష్ట్ర నాయకులు పానుగంటి యాదగిరి, కె. రవిందర్ నాయక్ , లచ్చిరాం నాయక్, మేడె రామకృష్ణ, ఎర్రవల్లి నాగమల్లు, రాంబాయి, మల్లయ్య, బింగి భాస్కర్, దళిత నాయకులు బట్టు రామచంద్రయ్య, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ ప్రోత్నక్ ప్రమోద్ కుమార్, ప్రభుత్వ న్యాయవాది నాగారం అంజయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు ఈరెపాక నర్సింహ్మా పడిగెల రేణక పాల్గొన్నారు.

ముగిసిన మొదటి బ్యాచ్ ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం



నవతెలంగాణ- భువనగిరి రూరల్

రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, బెంగళూరు వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు జరిగిన మొదటి బ్యాచ్ శిక్షణా కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ కార్యక్రమానికి డీఈవో కే.నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ ఆలోచనలు పెంపొందెలా ఉపాధ్యాయులు బోధించాలని, అందుకు ఉపాద్యాయులు నిరంతరం నేర్చుకోవాలని అన్నారు. విద్యార్థులకు పాఠాలు నేర్పాలి అంటే ఉపాద్యాయులు విద్యార్థులుగా మారి, సైన్స్ అంశాలు భావనలు నేర్చుకోవాలి అని రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ మెంబర్, ప్రముఖ సైన్స్ సాహిత్య రచయిత్రి చాగంటి కృష్ణ కుమారి అన్నారు. సుమారు 200 మంది జిల్లా ప్రాథమిక %డ% ఉన్నత పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం , జీవ శాస్త్రాలలో కొన్ని భావనలపై ప్రయోగాలు చేసారు. ఈ కార్యక్రంలో రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, బెంగళూరు నుంచి జయ తీర్థా రావ్ , రిసోర్స్ పర్సన్ లు పద్మ ప్రభు, పీర్షావలి, కరీమా , సెక్టోరల్ అధికారి శ్రీనివాస్ , జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరులో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌గ్యాధపాక నాగరాజు జన్మదిన కార్యక్రమాన్ని ఆలేరు పురపాలక సంఘం ఛైర్మన్ వస్పరి శంకరయ్య, ఆలేరు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ మండల కేంద్రంలో గురువారం కేక్ కట్ చేసి నిర్వహించారు. శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ ఆడేపు బాలస్వామి, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, పి ఏ సి ఎస్ ఛైర్మన్ మొగులగాని మల్లేశం , డైరెక్టర్ బీస కృష్ణంరాజు, గొర్ల కాపరుల సంఘం డైరెక్టర్ జల్లి నర్సింహులు, పూల శ్రావణ్, కందుల శ్రీకాంత్, ఆలేటీఅనిల్, చిమ్మి శివ మల్లు, ముదిగొండ శ్రీకాంత్, ఎండి ఫయాజ్,ఎండీ మహమూద్, టింకు, హేమెంధర్, సంతోష్, అంజన్ కుమార్, అందే భరత్, బింగి గణేష్, గొట్టిపాముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

నకిరేకల్ సెంటర్‌లో బస్ పాస్ల కౌంటర్ ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్

టిఎస్ఆర్టిసి సూర్యాపేట డిపో ఆధ్వర్యంలో నకరికల్ మెయిన్ సెంటర్లో ఏర్పాటుచేసిన బస్సు పాస్ కౌంటర్ ను నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ గురువారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా డిపో అసిస్టెంట్ మేనేజర్ వెంకటమ్మ మాట్లాడుతూ ఆర్టీసీ సేవలను వివరించారు. ప్రతి సోమ, బుధ, గురు వారాలలో ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు నెల వారి, సీజన్ టికెట్స్, స్టూడెంట్స్, దివ్యాంగుల పాసుల రెన్యువల్స్ తోపాటు కొత్తపాసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ గుడి చైర్మన్ నడికుడి వెంకటేశ్వర్లు, కంట్రోలర్ మన్నాన్, మజీద్ పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి నడవడికను అలవర్చుకోవాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



విద్యార్థులు చిన్ననాటి నుంచే మంచి నడవడిక కలిగిన్నప్పుడే ప్రయోజకులౌతారని విజయపురి నార్త్ ఎస్ఐ రాంబాబు అన్నారు. గురువారం స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో ఖోఖో కోర్టును ప్రారంభించి, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు అలవాట్లతో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగి పెద్దలను గౌరవిస్తూ గుణాత్మక విద్యపై మనసుపెట్టి చదివితే మంచి భవిష్యత్తు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుందరి, పీఈటీ కిరణ్ కుమార్, హనుమ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ క్రీడా పోటీలు ప్రారంభం

నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలోని పాలిటెక్నికల్ కళాశాల ప్రాంగణంలో గురువారం పాలిటెక్నికల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడాపోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత ఈ పోటీలను జెన్కో చీఫ్ ఇంజినీర్ మంగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య మాట్లాడుతూ.. క్రీడాకారులకు క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ఓడినవారు గెలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయులు, శంకర్, ప్రతాప్,వెంకట్, చక్రవర్తి, గిరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జేబులో నుంచి డబ్బులు దొంగతనం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి సీసీ రోడ్ల శంకుస్థాపన చేస్తున్న సమయంలో చిట్యాల పురపాలక కార్యాలయంలో మోటార్ మెకానిక్‌గా పనిచేస్తున్న ఏనుగు రవీందర్‌రెడ్డి అనే కార్మికుని జేబు నుంచి 24 వేల రూపాయలు దొంగలు దొంగలించారు. బాధితుడు సభ అయిపోయిన తర్వాత తన జేబులో ఉన్న డబ్బులను చూసుకోవడంతో ఆ డబ్బులు లేకపోవడంతో చుట్టుపక్కల వారిని అడగడం జరిగింది.

బీఆర్ఎస్‌తోనే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి

- జన్మనిచ్చిన గ్రామానికి రుణపడి ఉన్నా
- మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



బీఆర్ఎస్‌తోనే దేశం అన్నిరంగాల్లో అభివృద్ధిని సాదించుకుంటుందని మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆయన స్వస్థలం పినవూరలో ఎమ్మెల్సీ నిధులతో జరిగిన అభివృద్ధి పనులపై ఎంపీడీఓకు డాక్యుమెంట్లు అందజేసి మాట్లాడారు. తనకు జన్మనిచ్చిన గ్రామానికి ఎంత సేవ చేసినా అది చిన్నదే అవుతున్నదని తెలిపారు. మండలంలో అతిచిన్న పంచాయతీ పినవూరను అభివృద్ధి పథంలో ఉంచానని చెప్పారు. తాను ఎం ఎల్ సి గాలేకముందే గ్రామంలో సొంత ఖర్చులతో పాఠశాల, సీసీ రోడ్లు, గ్రామాభివృద్ధి చేసినట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ కసిరెడ్డి అనిత మేఘశ్యామ్ రెడ్డి, తేరా చెన్నారెడ్డి ఉన్నారు.

లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర సెక్రటరీగా లక్ష్మి తిరుపతి నాయక్

నవతెలంగాణ-డిండి



లంబాడీల ఐక్యవేదిక మహిళా విభాగం తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శిగా డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామ సర్పంచ్ జరుప్ల లక్ష్మి తిరుపతినాయక్ గురువారం ఎన్నికయ్యారు. య్యుత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, సర్పంచ్ ప్రతాప్ నగర్ మాట్లాడుతూ .నాకు ఇచ్చినటువంటి అవకాశాన్ని నా గిరిజన జాతి అభివృద్ధి కై నిరంతరం అంకిత భావంతో పని చేస్తానని అన్నారు. నా ఎన్నిక కు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ జాదవ్ గారికి మరియు రాష్ట్ర సమన్వయ కర్త గుగులోత్ రమేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మన ఊరు -మనబడి పనుల పరిశీలన

నవతెలంగాణ -చివ్వేంల

మన ఊరు మన బడి పనుల పరిశీలనలో భాగంగా గురువారం చివ్వేంల ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి అశోక్ సందర్శించి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ రావు, సర్పంచ్ జూలకంటి సుధాకర్ రెడ్డి, భద్రు నాయక్, ప్రధానోపాధ్యాయురాలు కళారాణి, ఇంచార్జ ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఐఏఎస్‌లకు ప్రాధాన్యం గల కీలక శాఖలు కేటాయించాలి

- కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ



బడుగు బలహీన వర్గాలకు చెందిన ఐఏఎస్‌లను ప్రాధాన్యత గల పోస్టలల్లో అవకాశం కల్పించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సాగర్ రోడ్డులోని మహాత్మా జ్యోతిభాపులే విగ్రహం వద్ద కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన ఐఏఎస్‌లకు వారి సామార్ధ్యానికి తగ్గట్టు పోస్టలు ఇవ్వకుండా కేవలం కొన్ని వర్గాల వారికే కీలక మైన పోస్టలలో నియమిస్తూన్నారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అధికారులను సైతం ఉన్నతమైన పోస్టలతో గౌరవిస్తూ ఉన్న ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే బలహీన వర్గాలకు చెందిన ఐఏఎస్‌లను అణగ దొక్కుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర మేర్పడితే కీలక పోస్టలు వస్తాయనుకున్న ఐఏఎస్‌లకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర నిరాశ మిగిల్చారు. ముఖ్యమంత్రి పేషీలో ఒక్క బీసీ ఐఏఎస్ లేరని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైన కళ్ళు తెరిచి బలహీన వర్గాల అధికారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయన నాగేశ్వరరావుయాదవ్, జయమ్మ, ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్, ఫారూఖ్, కవిత, మురళి ముదిరాజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నవతెలంగాణ-నార్కట్ పల్లి



కొండగట్టు దేవదర్శనానికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన నార్కట్‌పల్లిలో గురువారం చోటుచేసుకుంది. గత నెల 24 తేదీన కొండ అనిత కుటుంబ సభ్యులు, కొప్పు సుజాత కుటుంబ సభ్యులు కరీంనగర్ జిల్లా కొండగట్టుకు దర్శనానికి వెళ్లారు మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సుజాత అక్కడికక్కడే మరణించగా కొండా అనిత తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఆమె కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

పాత కక్షలతో వ్యక్తిపై కత్తితో దాడి

నవతెలంగాణ-నల్లగొండ



అన్న బిడ్డని కొంతకాలం నుండి లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని మనసులో పెట్టుకొని వ్యక్తిని కత్తితో పొడిచి గాయపరిచి పారిపోయిన ఘటన గురువారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. వన్ టౌన్ సిఐ రౌతు గోపి తెలిపిన వివరాల ప్రకారం. . కనగల్ మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ అయినా రాయల రామలింగం తన సొంత అన్న బిడ్డని నల్లగొండ మండలం తొరగల్ గ్రామానికి చెందిన నాగమల్ల రమేష్ కొంతకాలం నుండి లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని మనసులో పెట్టుకొని ఎలాగైనా చంపాలని తన ఆటోలో కత్తి పెట్టుకొని తిరుగుతున్నాడు. గురువారం రమేష్ ఆదిశగా పట్టణంలో బైక్ పై వెళుతున్న సమయంలో రమేష్ ను రామలింగం బండిని ఆపి ఆటోలో తెచ్చుకున్న కత్తితో పొడిచి పారిపోయాడు. గమనించిన స్థానికులు రమేషును వెంటనే ఆస్పత్రికి తరలించారు. రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

టీచర్‌ను కులం పేరుతో దూషించి వేధించిన మతోన్మాదులను కఠినంగా శిక్షించాలి

సూర్యాపేట : నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్ ను కులం పేరుతో దూషించి బలవంతంగా గుడికి తీసుకెళ్లి బొట్టు పెట్టించి అవమానించిన మతోన్మాద బీజేపీ, వీహెచ్‌పీ దుండగులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దళిత ఉపాధ్యాయుని బలవంతంగా మెడలు పట్టి లాక్కెళ్లి జై శ్రీరాం అనాలని, బొట్టు పెట్టుకోవాలని వత్తిడి చేయడం దుర్మార్గం మని పేర్కొన్నారు. తీవ్రమైన పరుష పదజాలంతో దూషిస్తూ అవహేళన చేశారని పేర్కొన్నారు. ఒక సైన్స్ టీచర్ మూఢత్వాలు ఎందుకు బోధిస్తారని ప్రశ్నించగా సైన్స్ మాత్రమే బోధిస్తామని ఉపాధ్యాయుడు బదులివ్వడం సరికాదని పేర్కొన్నారు . ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు.

'తహసీల్దార్ కార్యాలయంలో అక్రమ పట్టాలు'

తుంగతుర్తి : తుంగతుర్తి తహసీల్దార్ కార్యాలయంలో అక్రమ పట్టాలు చేస్తూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి కోతి ఇందిరా అన్నారు. గురువారం బాధిత వికాలంగునితో కలిసి ఆమె మాట్లాడారు. మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు దారం దామోదర్ సర్వే నెంబర్ 78/అ లో గల భూమిని అదే గ్రామానికి చెందిన వీఆర్ఏ అక్రమ పట్టా చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. వీఆర్ఏ అసలు పట్టాదారుని బెదిరిస్తూ భూమిపైకి వచ్చినట్లయితే ఎస్సీ యాక్ట్ కేసు నమోదు చేస్తానని బెదిరిస్తున్నారని వారసత్వంగా వచ్చిన భూమిని అక్రమ పట్టా చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి వీఆర్ఏ ద్వారా ప్రాణాన్ని ఉందని తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

స్కీమ్ వర్కర్ల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలి

సూర్యాపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీమ్ వర్కర్ల నాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల పట్ల నిర్లక్ష్యానికి నిరసనగా నేడు జిల్లా వ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల ధర్నాల్లో స్కీమ్ వర్కార్లందరు పాల్గోని జయప్రదం చేయాలని కోరారు. గురువారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.అచ్చేదిన్ పేరుతో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం గత ఎనిమిదేళ్ల కాలంలో స్కీములను స్కీమ్ వర్కర్ల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ముఖ్యంగా స్కీమ్ వర్కర్ల రక్షణ ,స్కీముల సంరక్షణ హక్కుల సాధన కోసం స్కీం వర్కర్లందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అంగన్వాడి ,ఆశ మధ్యాహ్నం భోజనం, ఐకెపి వివోఏలు, సర్వ శిక్ష అభియాన్, తదితర 72 స్కీములు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో నడుస్తున్నాయని వీటి ద్వారా ప్రజల సంక్షేమం అందడంతో పాటు ప్రభుత్వాన్ని కూడా ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. నేడు జరిగే నిరసన కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని కోరారు.

సమాచారహక్కు పరిరక్షణ సమితి క్యాలెండరు ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



సమాచార హక్కు పరిరక్షణ సమితి క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జిలు జస్టిస్ డీ.నాగార్జున, జస్టిస్ టీ.వినోద్ కుమార్ పరిరక్షణ జాతీయ చైర్మెన్ బొమ్మరబోయిన కేశవులతో కలిసి బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురువారం నల్లగొండ జిల్లా తన కార్యాలయంలో వారు మాట్లాడారు. సమాచారహక్కు పరిరక్షణ సమితి చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. మరింత విసృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ క్షేత్ర స్థాయిలో సామాన్యుడి వరకు అవగాహన పెంపొందించాలని సూచించారు. త్వరలో ఢిల్లీలో జాతీయస్థాయి అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు చెప్పారు. కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదప్రజలకు ఉచిత వైద్యం, ఉచిత విద్య అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ, ప్రోహిబీషన్ అండ్ ఎక్సైజ్ తెలంగాణ గవర్నమెంట్ ప్లీడరు డీఎల్. పాండు, సమాచారహక్కు పరిరక్షణ సమితి జాతీయ కోఆర్డినేటర్ గాదం ఉత్తరయ్య ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ బండమీది అంజయ్య తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కన్నెబోయిన ఉషారాణి, గాదం యాదగిరి రాష్ట్ర రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, చింతపల్లి సదాలక్ష్మి, కట్ట శ్రీనివాస్ సమాచార హక్కు పరిరక్షణ సమితి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంభించాలని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో కోర్ కార్బన్ ఎక్సోల్యూషన్ ప్రయివేట్ లిమిటెడ్ నేతృత్వంలో స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వాటర్ మేనేజ్ మెంట్ అవగాహన కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతుని రాజుని చేయడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని రైతు క్షేమమే దేశానికి శ్రీరామ రక్ష అని, రైతు సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు చేపడుతుందని, రాష్ట్రంలోని రైతాంగం సంతోషాలతో ఉన్నారనిన్నారు. అయితే రైతులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వ్యవసాయంలో నూతన పద్ధతులను పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందే మార్గాల వైపు దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు మంగమ్మ, గ్రామశాఖ అధ్యక్షులు మహమ్మద్ సలీం, శ్రీనివాస్‌రెడ్డి, నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

కోదాడరూరల్ : పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో టీపీటీఎఫ్ డివిజన్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు బడుగుల సైదులు అధ్యక్షతన డైరీ క్యాలెండర్ ను ఎంఈఓ సలీం షరీఫ్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రాపర్తి రామ నరసయ్య, రిటైర్డ్ సీనియర్ నాయకులు డిఎన్ స్వామి. జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతరావు, కైలాసపు వెంకటేశ్వర్లు, కందిబండ రామారావు, వివిధ మండలాల బాధ్యులు మల్లబోయిన సత్యనారాయణ, రామినేని సతీష్, పి కృష్ణయ్య, రామినేని విజయ్, ఉమామహేశ్వరరావు , నక్క రాజ మహేందర్ పాల్గొన్నారు.